AKANDA BHOOMI RNI : APTEL/2022/84042
అఖండ భూమి
ఎడిటర్: యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో అఖండ భూమి తెలుగు దినపత్రికకు జిల్లా ఇన్చార్జులు నియోజకవర్గం ఇన్చార్జిలో మండల రిపోర్టర్లు కావలెను
పూర్తి వివరాలకు సంప్రదించండి
ఫోన్ నెంబర్స్
9440912389,
9490315559
అఖండ భూమి చీఫ్ ఎడిటర్





శ్రీ శ్రీ శ్రీ పోలతల అక్క దేవతలు

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 264, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుదవారం 23-10-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## దేశంలోని అన్ని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బాంబు బెదిరింపు... సికింద్రాబాద్ స్కూల్లో తనిఖీలు

- సోమవారం అర్ధరాత్రి మెయిల్ రూపంలో బెదిరింపు
- దేశవ్యాప్తంగా అన్ని స్కూళ్ళలో క్షుణ్ణంగా తనిఖీలు
- సికింద్రాబాద్‌లోని జవహర్ నగర్ సీఆర్పీఎఫ్ స్కూల్లో పోలీసుల తనిఖీలు




## పాకిస్థాన్‌కు చెందిన కొత్త ఉగ్రవాద గ్రూపును తుదముట్టించిన జమ్మూకశ్మీర్ సీఐకే

- ఆదివారం ఒక డాక్టర్, ఆరుగురు వలస కూలీలను హత్య చేసిన ఉగ్రవాదులు
- పలు జిల్లాల్లో మేజర్ ఆపరేషన్ నిర్వహించిన జమ్మూకశ్మీర్ పోలీసులు
- లష్కరే సంస్థకు చెందిన 'తెహ్రీక్ లబైక్ య ముస్లిం' నామరూపాల్లేకుండా చేసిన పోలీసులు





## హెజ్‌బొల్లా రహస్య బంకర్‌లో.. భారీగా బంగారం, నోట్ల గుట్టలు

హెజ్‌బొల్లా రహస్య బంకర్‌ను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంది. ఓ ఆస్పత్రి కింద ఉన్న బంకర్‌లో భారీగా బంగారం, నోట్ల గుట్టలు ఉన్నట్లు ఇజ్రాయెల్ ధృవీకరిస్తూ ఓ వీడియోను విడుదల చేసింది.




హెజ్‌బొల్లా రహస్య బంకర్‌ను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంది. ఓ ఆస్పత్రి కింద ఉన్న బంకర్‌లో భారీగా బంగారం, నోట్ల గుట్టలు ఉన్నట్లు ఇజ్రాయెల్ ధృవీకరిస్తూ ఓ వీడియోను విడుదల చేసింది. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను హతమార్చిన నేపథ్యంలో ఇజ్రాయెల్‌పై మిగతా 2లో

## 16వ బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ



రష్యాలో ప్రధాని మోదీ పర్యటన రెండు రోజులపాటు సాగనుంది.

ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాలకు చెందిన ప్రతినిధులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు.

16వ బ్రిక్స్ సదస్సు 'సమాన రీతిలో ప్రపంచ అభివృద్ధి- భద్రత కోసం బహుపాక్షికతను బలోపేతం చేయడం' అనే అంశంపై జరగనుంది.

న్యూఢిల్లీ: రష్యాలో 16వ బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ రష్యాలోని కజాన్ నగరానికి తరలివెళ్లారు. మిగతా 2లో

## మెటాతో ఎంవోయూ ఒక మైలురాయి

- క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు,సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే.
- కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూల్లో నిరీక్షణ తప్పదు.
- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు.
- అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది.
- విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు.



ఢిల్లీ: క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో మిగతా 2లో

## కాలకేయులకు 'కూటమి' అండ



రాష్ట్రంలో పేట్రేగిపోతున్న నేరస్తులు, ఉన్మాదులు

120 రోజుల్లో 74 మందికిపైగా ఆడపిల్లలపై హత్యలు, అత్యాచారాలు

గుడి, బడి తేడాలేకుండా బెల్టు షాపులు

నగరి: రాష్ట్రంలో నేరస్థులు, ఉన్మాదులు పేట్రేగిపోతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్కేరోజా ధ్వజమెత్తారు. సోమవారం చిత్తూరు జిల్లా నగరి పట్టణంలోని మిగతా 2లో


# వారిపై చర్యలు తప్పవు

- వైసీపీ ప్రభుత్వంలో గాడి తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలోకి తీసుకువస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.
- వైసీపీ నాయకులకు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని.. ప్రజలకే తాము జవాబు దారితనంగా ఉంటామని అన్నారు.
- జగన్ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.
- ఏపీలో ఎక్కడ కూడా సీ.సీ కెమెరాలు పని చేయడం లేదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.



అమరావతి: వైసీపీ ప్రభుత్వంలో గాడి తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలోకి తీసుకువస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. వైసీపీ నాయకులకు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని.. ప్రజలకే తాము జవాబు దారితనంగా ఉంటామని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఏపీలో ఎక్కడ కూడా సీ.సీ కెమెరాలు పని చేయడం లేదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.. మిగతా 2లో

## ఉపాధి కల్పన సవాలే కానీ...



ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు.

ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.వస్తు, సేవల మిగతా 2లో

# మూసీపై సీఎంది పూటకోమాట

- ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి.. గురుకులాలను బాగు చేయాలి.. హరీశ్‌రావు డిమాండ్
- ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలి
- మూ సీ నది ప్రక్షాళనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూటకోమాట మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా విమర్శించారు.
- మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి కోసం రూ. 1.50 లక్షల కోట్ల ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జూలై 20న సీఎం ప్రకటించారని ఆయన గుర్తుచేశారు.



హైదరాబాద్: మూ సీ నది ప్రక్షాళనపై ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూటకోమాట మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎ క్స్' వేదికగా విమర్శించారు. మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి కోసం రూ. 1.50 లక్షల కోట్ల ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జూలై 20న సీఎం ప్రకటించారని ఆయన గుర్తుచేశారు. అలాగే సెప్టెంబర్ 6న సీఎం విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ: దిరోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకాన మీ' అనే విజన్ డాక్యుమెంట్‌లోనూ ఇదే విష యాన్ని పొందుపరిచారని పేర్కొన్నారు. మిగతా 2లో

## సీఎంలను దించేందుకు మతకలహాలు సృష్టించిన పార్టీ కాంగ్రెస్



హైడ్రా ఉద్దేశం వేరే! మీ పద్ధతికి వ్యతిరేకం..

హిందూ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం అయిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.

సీఎంలను దించేందుకు మతకలహాలను సృష్టించే పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు.

హిందూ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం అయిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.సీఎంలను దించేందుకు మతకలహాలను సృష్టించే పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ముత్యాలమ్మ గుడి విషయంలో మిగతా 2లో

# ఉన్మాదంతో దాడులు

ప్రార్థనా మందిరాలపై దాడులతో ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారు

ప్రజలు సంయమనంతో వ్యవహరించాలి.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవు

పోలీసులు గౌరవంగా ఉండాలి.. ఒకరి దగ్గర చేయిచాపే పరిస్థితి వద్దు

పోలీస్ అమరుల కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటన

వీర మరణం పొందిన పోలీసుల కుటుంబాలకు భారీగా పరిహారం




హైదరాబాద్: కొందరు ఉన్మాదం, భావోద్వేగంతో మందిరాలు, మజీద్‌లపై దాడులు చేస్తూ.. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ గుడి సంఘటన సహా ఇటీవల జరిగిన మరికొన్ని ఘటనలు ఆందోళనకరమని పేర్కొన్నారు. నేరాలకు పాల్పడినవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా సమాజానికి చెడు చేసేవారి విషయంలో ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. తెలంగాణ సమాజం ఎంతో తెలివైనదని, మత విద్వేషాలను అరికట్టడంలో ప్రజలు ప్రభుత్వానికి సంపూర్ణంగా సహకరిస్తున్నారని చెప్పారు. మిగతా 2లో

## కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్



విద్యుత్ ఛార్జీల అంశంపై ఈఆర్సీ వద్దకు కేటీఆర్ వెళ్లడం ఒక పెద్ద జోక్ అని, ఆయన ఒక జోకర్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్ అయ్యారు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం(అక్టోబర్22) మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్, బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డారు.

హైదరాబాద్: విద్యుత్ ఛార్జీల అంశంపై ఈఆర్సీ వద్దకు కేటీఆర్ వెళ్ళడం ఒక పెద్ద జోక్ అని, ఆయన ఒక జోకర్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్ అయ్యారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం(అక్టోబర్22) మిగతా 2లో

## దేశంలోని అన్ని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బాంబు బెదిరింపు... సికింద్రాబాద్ స్కూల్లో తనిఖీలు

ఢిల్లీ, హైదరాబాద్ సహా దేశంలోని అన్ని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు సోమవారం అర్ధరాత్రి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో బాంబ్ స్క్వాడ్ లతో తనిఖీలు చేపట్టారు. సికింద్రాబాద్‌లోని జవహర్ నగర్ పరిధిలోని సీఆర్పీఎఫ్ పాఠశాల వద్ద కూడా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న సీఆర్పీఎఫ్ స్కూళ్లకు మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి.బెదిరింపు మెయిల్ వచ్చిన విషయం తెలియగానే జవహర్ నగర్ సీఆర్పీఎఫ్ స్కూల్ వద్దకు చేరుకున్న పోలీసులు విద్యార్థులను, అక్కడున్న వారిని బయటకు పంపించారు. ఘటనాస్థలికి చేరుకున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు, కుషాయిగూడ ఏసీపీ మహేశ్ పరిస్థితిని పరిశీలించారు. అయితే ఈ బెదిరింపు మెయిల్ వట్టిదే అని తేలింది.ఆదివారం నాడు దేశరాజధానిలోని రోహిణిలో సీఆర్పీఎఫ్ స్కూల్ వద్ద పేలుడు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన మరుసటిరోజే దేశవ్యాప్తంగా అన్ని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో పోలీసులు, యాజమాన్యం అప్రమత్తమైంది.

## పాకిస్థాన్‌కు చెందిన కొత్త ఉగ్రవాద గ్రూపును తుదముట్టించిన జమ్మూకశ్మీర్ సీఐకే

జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఓ మేజర్ పోలీస్ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ నామరూపాల్లేకుండా పోయింది. శ్రీనగర్, గండెర్బల్, బండీపుర, కుల్గాం, బుద్గాం, అనంతనాగ్, పుల్వామా జిల్లాల్లో జమ్మూకశ్మీర్ పోలీస్‌కు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ వింగ్ (సీఐకే) మేజర్ ఆపరేషన్ నిర్వహించింది.ఈ సందర్భంగా నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)కి చెందిన శాఖ 'తెహ్రీక్ లబైక్ య ముస్లిం' (టీఎల్ఎం)ను నామరూపాల్లేకుండా చేశారు. ఈ సంస్థను పాకిస్థాన్ నుంచి 'బాబా హమాస్' అనే వ్యక్తి ఆపరేట్ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. దాడులు ఇంకా కొనసాగుతున్నాయి. ఆదివారం గండెర్బల్ జిల్లాలో ఉగ్రవాదులు ఒక డాక్టర్, ఆరుగురు వలస కార్మికులను హత్య చేసిన నేపథ్యంలో పోలీసులు ఈ ఆపరేషన్ నిర్వహించారు.

## హెజ్‌బొల్లా రహస్య బంకర్‌లో.. భారీగా బంగారం, నోట్ల గుట్టలు

ప్రతీకార దాడులకు దిగుతామని లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్.. హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలను లక్ష్యంగా చేసుకుంది. ఓ ఆస్పత్రి కింద ఉన్న రహస్య సొరంగంలో మిలిటెంట్ గ్రూప్‌నకు సంబంధించి భారీగా బంగారం, నోట్ల గుట్టలు ఉన్నట్లు తమకు సమాచారం ఉందని ఐడీఎఫ్ సంచలన వీడియో విడుదల చేసింది.ఈ మేరకు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మాట్లాడుతూ.. హెజ్‌బొల్లా ఆర్థిక వనరులపై వరుసగా దాడులకు పాల్పడుతున్నాం. ఆదివారం రాత్రి జరిపిన దాడుల్లో ఓ బంకర్‌ను ధ్వంసం చేశాం. ఆ రహస్య బంకర్‌లో భారీగా బంగారం, వేల డాలర్ల నగదును గుర్తించాం. ఇజ్రాయెల్‌పై దాడులకు ఈ నగదునే వినియోగిస్తున్నట్లు సమాచారం ఉంది. ఈ మిలిటెంట్ గ్రూప్‌నకు బీరుట్ నడిబొడ్డున మరో రహస్య బంకర్ ఉంది. అల్ %-% సాహెల్ ఆస్పత్రి కింద ఉన్న ఆ రహస్య బంకర్‌లో వందల మిలియన్ల కొద్దీ డాలర్లు, బంగారం గుట్టలు ఉన్నట్లు తెలిసింది. ఆ బంకర్‌పై ఇంకా తాము దాడులకు పాల్పడలేదు. ఆ బంకర్‌లో 500 బిలియన్ డాలర్ల నగదు(రూ. 4,200 కోట్లకు పైగా) ఉంటుందని అంచనా వేస్తున్నాం అని హగారీ పేర్కొన్నారు.బంకర్ ఉన్న ప్రాంతంలోని ఆస్పత్రిపై దాడులకు పాల్పడమని, తమ యుద్ధం కేవలం హెజ్‌బొల్లాతో మాత్రమే అని హగారీ స్పష్టం చేశారు. లెబనీస్ పౌరులకు ఎలాంటి హానీ కలిగించమని పేర్కొన్నారు. మొత్తానికి ఈ పరిణామాల నేపథ్యంలో ఆస్పత్రిని అధికారులు ఖాళీ చేయిస్తున్నట్లు సమాచారం.

## ఉపాధి కల్పన సవాలే కానీ...

విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు.దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. "చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది" అని ఆర్థిక మంత్రి అన్నారు.యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ప్లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

## కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్

మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్, బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డారు. 'పార్లమెంట్‌లో ఒక్క సీటు రాకున్నా,అసెంబ్లీలో ఓడించినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదు.200 యూనిట్ల ఫ్రీ కరెంటును పేదవాళ్ళకు మా ప్రభుత్వం ఇస్తోంది. కేంద్ర మంత్రులు సంజయ్,కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కి ఎంత నిధులు తెచ్చారు'అని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

### పార్లమెంట్ సెంట్రల్‌హాల్ తరహాలో అసెంబ్లీ..

'రూ.49కోట్ల అంచనాతో అఘాఖాన్ ట్రస్ట్ అసెంబ్లీని ఆధునికీకరిస్తోంది. ఈ పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.నిజాం తరహాలో ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నారు.పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ,కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నాం?.ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్ కు వెళ్లాలంటే వెహికిల్‌లో సీఎం మంత్రులు వెళ్లాల్సి వస్తుంది. రెండూ ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుంది'అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. విద్యుత్ చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, దీన్ని అడ్డుకోవాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు నిన్న రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి వద్దకు వెళ్లడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం విమర్శించారు.విద్యుత్ చార్జీలపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లడం పెద్ద జోక్ అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని ప్రశ్నించారు. రూ.49 కోట్లతో అసెంబ్లీని పునర్నిర్మిస్తామని, పార్లమెట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ రెండు ఒకే దగ్గర ఉంటే టైమ్ సేవ్ అవుతుందన్నారు.

## సీఎంలను దించేందుకు మతకలహాలు సృష్టించిన పార్టీ కాంగ్రెస్



ప్రశాంతంగా ర్యాలీ చేస్తే మా కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు పెట్టారని మండిపడ్డారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బయటివాళ్లు వచ్చి చెప్పులు వేస్తే మా వాళ్లపై విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేశారన్నారు. ఇకనైనా అన్ని వర్గాల క్షేమం కోసం పని చేయాలని లేకుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదన్నారు. బాంబు పేలుళ్లు, రక్తపాతాన్ని ఏ మత పెద్దలు సహించరన్నారు.హైడ్రా ఉద్దేశం వేరే ఉందని నేను చెప్పిన మాటలు ఇప్పటికీ ప్రజలు నమ్ముతున్నారని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాట్ కామెంట్స్ చేశారు.మంగళవారం ఫతేనగర్ డివిజన్‌లో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు ఈటల రాజేందర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన తర్వాత ముందు మురికినీళ్లను శుద్ధి చేయండని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రసాయన వ్యర్థాలను శుద్ధి చేస్తేనే మూసీ బాగుపడుతుందని సూచించారు. తాము మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, చేస్తున్న పద్ధతికి వ్యతిరేకమని అన్నారు. ప్రజల సమస్యల మీద నేను కొట్లడుతున్నారని, మీ సహకారం లేనిదే అది పూర్తి కాదని చెప్పారు.నన్ను గెలిపించి నాలుగు నెలలు దాటిందన్నారు. ఈ నాలుగు నెలల కాలంలో ఢిల్లీ వెళ్ళినప్పుడు తప్ప ప్రతిరోజు మల్కాజిగిరి నియోజకవర్గంలోనే తిరుగుతున్నట్లు వెల్లడించారు. ఎంత తిరిగినా ఒడవని నియోజకవర్గం ఇదని, ఎంత విన్నా ఒడవని గాథ ఉంది ఇక్కడ అని తెలిపారు. కలెక్టర్‌ను,హెచ్ఎండీఏ కమిషనర్‌ను, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ ఎండీని ఎమ్మెల్యేలు అందరితో కలిసి కలిశామన్నారు. అక్కడికి వెళ్ళినా డబ్బులు లేవంటున్నారని, కేంద్రంలో అర్బన్ డెవలప్మెంట్ మంత్రిని కూడా కలిశామన్నారు. స్వచ్ఛ భారత్, స్మార్ట్ సిటీ కింద డబ్బులు ఇవ్వమని కోరినట్లు వెల్లడించారు. చెరువుల్లోకి మురుగునీటిని పోకుండా దారి మళ్లించేందుకు గతంలో "స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ కార్యక్రమం" తీసుకువచ్చిందన్నారు. దానికి కొన్ని నిధులు కేటాయించాలని కోరినట్లు వివరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ మహేందర్, కూకట్పల్లి బీజేపీ ఇంచార్జ్ కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మెటాతో ఎంవోయూ ఒక మైలురాయి

ఇప్పటికీ ఎడతెగని క్యూల్లో నిరీక్షణ తప్పదు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు. వాట్సాప్‌లో ఒక టెక్స్ట్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు, సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే..వాట్సాప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు

అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏడాది క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సాప్ ద్వారా చెల్లించవచ్చు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్ స్టా ఫ్లాట్‌ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో కీలక ఒప్పందం కుదుర్చుకోనుంది ఏపీ ప్రభుత్వం. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మెటా ప్రజలకు ప్రభుత్వం నుంచి పౌరసేవలు వాట్సాప్ బిజినెస్ ద్వారా అందించేందుకు అంగీకరించింది.మెటా ఫ్లాట్ ఫాం వాట్సాప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది. మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నరెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని సిటిజెన్ సర్వీసెస్ ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీ లోని 1 జన్‌పథ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ చేసుకున్నారు.

### మెటాతో ఎంవోయూ

మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేష్ అభివర్ణించారు. యువగళం పాదయాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి.. మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తామని హామీ ఇచ్చానని చెప్పారు. తాను మాట ఇచ్చినట్టే ఈరోజు మెటాతో ఒప్పందం ద్వారా వాట్సాప్‌లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా మెటాతో ఒప్పందం చేసుకున్నామని... రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, త్వరగా పొందేలా ఏర్పాట్లు చేస్తామని ఐటీ మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

### ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చాలా సంతోషం- మెటా ఇండియా

మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సాప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని సంధ్యా దేవనాథన్, వైస్ ప్రెసిడెంట్, మెటా ఇండియా ప్రకటించారు. అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సాప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందని, తమ డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.హెచ్‌సీఎల్ విస్తరణ, ఫాక్స్ కాన్, టీసీఎల్ వంటి గేమ్ ఛేంజర్ కంపెనీలను ఏపీకి రప్పించిన లోకేష్, మెటాతో ఒప్పందంతో తానేంటో, తన పనితీరు ఏ రేంజులో ఉంటుందో చెప్పకనే చెప్పారు. సీఎం చంద్రబాబు ఈ గవర్నెన్స్ ఆలోచనలను అమలు చేయడంలో లోకేష్ జెట్ స్పీడుతో పనిచేస్తున్నారు. ఢిల్లీలోని 1 జన్‌పథ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్, డైరెక్టర్ రవి గార్గ్, డైరెక్టర్ పబ్లిక్ పాలసీ నటాషా, ప్రభుత్వం తరపున ఐఏఎస్ అధికారులు యువరాజ్, ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ పాల్గొన్నారు.

# వారిపై చర్యలు తప్పవు




మంగళవారం టీడీపీ కార్యాయలంలో హోం మంత్రి వంగలపూడి అనిత మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థను గాడిలో పెట్టడానికి వందల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గంజాయి పండించి వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని విమర్శలు చేశారు. ఐదేళ్లలో జరిగిన దాడులు, అత్యాచారాలు, హత్యలపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్‌కు అస్సలు స్పెషల్ కోర్టు అంటే తెలుసా అని ప్రశ్నించారు. గతంలో నేరం జరిగితే 6 నెలలు దాటినా నిందితులు దొరికేవారు కాదని అన్నారు. ఇప్పుడు ఘటన జరిగిన 24 గంటల్లో నిందితులను పట్టుకుంటున్నామని తెలిపారు. గతంలో మహిళపై అఘాయిత్యాలు జరిగితే జగన్ ఎందుకు పరామర్శించలేదని హోం మంత్రి వంగలపూడి అనిత అడిగారు. వైసీపీ ప్రభుత్వంలో తప్పు చేసిన వారిపై తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు అన్నారు. గుంటూరులోని జీజీహెచ్‌లో బ్రెయిన్ డెడ్ అయిన తెనాలి యువతి సహన కుటుంబ సభ్యులను టీడీపీ నేతలు ఆలపాటి రాజా, నక్కా ఆనంద్ బాబు ఇవాళ(మంగళవారం) పరామర్శించారు. తెనాలిలో 2 రోజుల క్రితం ప్రమాదానికి గురైన సహనాని పరామర్శించామని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు అన్నారు.వైసీపీ నేతలు ఈ విషయంపై రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు, మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరుకు రేపు రావడం అంటే నవ్వొస్తుందని అన్నారు. వైసీపీ హయాంలో జరిగిన దాడులు, హత్యలు జగన్ మరచిపోయారేమో అనిపిస్తోందని విమర్శించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు వైద్యులకు సూచించారని అన్నారు. సహనాకి అన్నిరకాల సహాయక వనరులు సత్వరమే అందిస్తామని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు భరోసా కల్పించారు,సహనా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారని మాజీ మంత్రి ఆలపాటి రాజా అన్నారు. సహనా కోసం ప్రభుత్వ వైద్యులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సహనా విషయంలో వైసీపీ రాజకీయ రంగు పులమడం సిగ్గుచేటు అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయిందని ఆలపాటి రాజా మండిపడ్డారు.బాధితులకు సహాయం అందడం లేదని వైసీపీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.. రాష్ట్రంలో జగన్ రెడ్డి విద్వేషాలు సృష్టించాలని చూస్తే చంద్రబాబు చూస్తూ కూర్చోరని హెచ్చరించారు, జగన్ రెడ్డి గుంటూరు పర్యటన చేస్తే ఏమైనా భూమి బద్దలవుతుందా అని నిలదీశారు. సహనా విషయంలో నేరస్తులు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మూసీపై సీఎంది పూటకోమాట

కానీ దీనిపై విపక్షాలు ప్రశ్నిస్తే తాను ఎన్నడూ రూ. 1.50 లక్షల కోట్ల ఖర్చువుతుందని చెప్పలేదంటూ సీఎం ఆవేశంతో ఊగిపోతున్నారని హరీశ్ ఎద్దేవా చేశారు. మూసీ పునరుజ్జీవం పేరిట ప్ర జాధనం లూటీ చేయాలనుకొనే ప్రభుత్వ కు ట్రను బట్టబయలు చేస్తామనిస్పష్టం చేశారు.


### ప్రవీణ్‌ను ఆహ్వానించి అరెస్టు చేస్తారా?

గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీసు అమరుల సంస్మరణ కార్యక్రమానికి మాజీ ఐపీఎస్ అధికారి, తమ పార్టీ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌ను ఓవైపు ఆహ్వానించి మరోవైపు హౌస్ అరెస్ట్ చేయడాన్ని హరీశ్‌రావు ఖండించారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రకటన చేశారని.. ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదమని హరీశ్‌రావు ఓ ప్రకటనలో మండిపడ్డారు.మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ గురుకులానికి చెందిన నలుగురు విద్యార్థినులు విద్యుదాఘాతానికి గురవ్వడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. విద్యార్థినులు కరెంట్ షాక్ తగిలి గాయపడటం దురదృష్టకరమని అన్నారు.సిబ్బంది నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నదని.. ప్రభుత్వ పట్టింపు లేనితనం పిల్లల ప్రాణాల మీదకు తీసుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో పాము కాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, ఫుడ్ పాయిజన్ కేసులు సర్వసాధారణమయ్యాయని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు ఆ జాబితాలో కరెంట్ షాకులు చేరాయని మండిపడ్డారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని అన్నారు. గాడి తప్పిన గురుకులాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థినులు గాయాల పాలవడం దురదృష్టకరమని, ప్రభుత్వం మొద్దు నిద్ర పిల్లల ప్రాణాల మీదకు తెస్తున్నదని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.గురుకులాల్లో కరెంట్ షాక్ తగిలి విద్యార్థినిలకు గాయాలైన ఘటనపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా.. సిబ్బంది నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నదని, ప్రభుత్వ పట్టింపులేని తనం పిల్లల ప్రాణాల మీదకు తెస్తున్నదని ఆరోపించారు.మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ గురుకులానికి చెందిన నలుగురు విద్యార్థినులు కరెంట్ షాక్ తగిలి గాయాల పాలవడం



దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో పాము కాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, ఫుడ్ పాయిజన్ కేసులు సర్వసాధారణం అయ్యాయని.. ఇప్పుడు ఆ జాబితాలో కరెంట్ షాకులు కూడా చేరాయని వ్యాఖ్యానించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, గాడి తప్పిన గురుకులాలను బాగు చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## 16వ బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ



రష్యాలో ప్రధాని మోదీ పర్యటన రెండు రోజులపాటు సాగనుంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాలకు చెందిన ప్రతినిధులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు.16వ బ్రిక్స్ సదస్సు 'సమాన రీతిలో ప్రపంచ అభివృద్ధి-భద్రత కోసం బహుపాక్షికతను బలోపేతం చేయడం' అనే అంశంపై జరగనుంది. కాగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య ద్వైపాక్షిక సమావేశానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తోంది. ఈ సందర్భంగా విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ వ్యవస్థాపక సభ్యులతో పాటు కొత్త సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అక్టోబరు 22న సమ్మిట్ ప్రారంభం కానున్నదని, తొలిరోజు సాయంత్రం నేతలకు విందు ఉంటుందన్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో 23న ఉదయం క్లోజ్డ్ ప్లీనరీ, మధ్యాహ్నం ఓపెన్ ప్లీనరీ సెషన్ ఉంటుంది.బ్రిక్స్ సదస్సుకు ముందు భారత్, చైనాల మధ్య కొత్త ఒప్పందం కుదిరింది. 2020 నుంచి కొనసాగుతున్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించే దిశగా ముందడుగు పడింది. రెండు దేశాల మధ్య సైనిక, దౌత్య స్థాయిలో కసరత్తుల తర్వాత, వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ)పై పెట్రోలింగ్, సైనిక ఉద్రిక్తతను తగ్గించడానికి ఒప్పందం కుదిరింది.ఇదిలా ఉండగా ప్రధాని మోదీ పర్యటనకు ముందు కజాన్‌లోని భారత కమ్యూనిటీకి చెందినవారు ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్న దృశ్యాలు వెలికివచ్చాయి. బ్రిక్స్ గ్రూపులో 2010 నుండి బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా ఉన్నాయి. తాజాగా ఇరాన్, ఈజిప్ట్, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఎఈ) దీనిలో చేరాయి.

## కాలకేయులకు 'కూటమి' అండ

తన స్వగృహంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఆడపిల్లల తండ్రులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారన్నారు. కూటమి నేతల అండతో కాలకేయులు రాజ్యమేలుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నివాసమున్న చోటే టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని అనుచరుడు నవీన్ ఒక అమ్మాయిపై దాడిచేస్తే ఆమె బ్రెయిన్ డెడ్ అయి ఆస్పత్రిలో ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు గానీ, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌గానీ, హోమ్ మంత్రి అనిత గానీ, స్థానిక ఎమ్మెల్యేగానీ పరామర్శించలేదన్నారు.సత్వర వైద్యసేవలు సైతం అందించే ప్రయత్నం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణ ఇచ్చే పని పక్కన బెట్టి అధికార పార్టీ నాయకులు చెప్పే వారిపై కేసులు ఎలా బనాయించాలి, ఎలా అరెస్టు చేయాలి అనే ఆలోచిస్తున్నారని విమర్శించారు. 120 రోజుల్లో 74కు పైగా ఆడపిల్లలపై అత్యాచారాలు, హత్యలు జరిగితే.. సమాధానం చెప్పాల్సిన హోమ్ మంత్రి నేను గన్ ఎత్తుకు తిరగాలా, లాఠీ ఎత్తుకు తిరగాలా అంటూ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారన్నారు.బద్వేలులో నిన్న అమ్మాయి చనిపోయిందని, 10వ తరగతిలో టాపర్ అయిన దస్తగిరమ్మను విఘ్నేష్ అనే వ్యక్తి తీసుకెళ్లి తన కోరిక తీర్చుకుని కాల్చి చంపేస్తే.. బావమరిది బాలకృష్ణ నడిపే అన్‌స్టాపబుల్ షోలో చంద్రబాబు నవ్వుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలో ఉన్న వీరికి.. ఆడపిల్లలపై ఏమాత్రం ప్రేమ, గౌరవం ఉన్నా మహిళా పోలీస్ స్టేషన్లను, దిశా చట్టాన్ని, యాప్‌ను పునరుద్ధరించాలని రోజా డిమాండ్ చేశారు.

# ఉన్మాదంతో దాడులు

హైదరాబాద్‌లోని గోషామహల్ పోలీస్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలీసు అమరుల స్మారకం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఉద్దేశించి మాట్లాడారు. "ప్రజల భద్రత కోసం ఉగ్రవాదులు, మావోయిస్టుల చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకం. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారు. అయితే ఏ చిన్న తప్పు జరిగినా ప్రభుత్వం, పోలీసుల ప్రతిష్ట పోతుంది. అలాంటి వాటికి అవకాశం ఇవ్వకూడదు. పోలీసులపై ప్రజల్లో గౌరవం పెరిగేలా పనిచేయాలి. ఒకరి దగ్గర చేయిచాచే పరిస్థితి ఉండకూడదు. ఖద్దరు, ఖాకీలను సమాజం నిశితంగా గమనిస్తుంది. ఆ గౌరవాన్ని కాపాడుకునేలా నడుచుకోవాలి.." అని సీఎం రేవంత్ సూచించారు. సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై కఠినంగా ఉంటాం సరికొత్త పంథాలో జరుగుతున్న సైబర్ నేరాలు, యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కఠినంగా ఉంటుందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలని, బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని పోలీసులకు సూచించారు. హైదరాబాద్ నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సిబ్బందిని, కృత్రిమ మేధ (ఏఐ)ను వాడుకోవాలని డీజీపీ, హైదరాబాద్ సీపీలను ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీసు అమరులపై రాసిన 'అమరులు వారు' అనే పుస్తకాన్ని డీజీపీ జితేందర్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌లతో కలిసి సీఎం ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన రిటైర్డ్ ఐపీఎస్ అధికారుల వద్దకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి ఒక్కరిని పలకరించారు. కార్యక్రమంలో హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సీఐడీ డీజీ శిఖాగోయల్, అడిషనల్ డీజీలు మహేశ్ భగవత్, సంజయ్‌కుమార్ జైన్ ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పోలీసు అమరులకు భారీగా ఎక్స్‌గ్రేషియా.. విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అలా అమరులైన పోలీస్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సైలకు రూ.కోటి.. ఎస్సై, సీఐలకు రూ.1.25 కోట్లు, డీఎస్పీ, ఏఎస్పీలకు రూ.1.50 కోట్లు, ఎస్పీ స్థాయి నుంచి ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రకటించారు. అదేవిధంగా శాశ్వత అంగవైకల్యానికి గురైన కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సైలకు రూ.50 లక్షలు, ఎస్సై, సీఐ, డీఎస్పీ, ఏఎస్పీ వరకు రూ.60 లక్షలు, ఐపీఎస్‌లకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తామని చెప్పారు. ఇక తీవ్రంగా గాయపడిన వారిలో కానిస్టేబుల్ నుంచి ఏఎస్పీ వరకు రూ.10 లక్షలు నష్టపరిహారం ఇస్తామని.. ఎస్పీ, ఆపై ర్యాంకు అధికారులు తీవ్రంగా గాయపడితే రూ.12 లక్షలు ఎక్స్‌గ్రేషియాగా ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ఇటీవల మృతి చెందిన ఐపీఎస్ రాజీవ్‌రతన్ కుమారుడికి గ్రేడ్%-%2 మున్సిపల్ కమిషనర్‌గా, కమాండెంట్ మురళి కుమారుడికి డిప్యూటీ ఎమ్మార్వోగా ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. పోలీస్ అమరుడు ఆది ప్రవీణ్ కుటుంబానికి అండగా ఉంటాం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ ప్రాంతంలో ఈ ఏడాది ఫిబ్రవరి 11న కూంబింగ్ ఆపరేషన్ చేస్తుండగా విద్యుత్ షాక్‌తో మృతిచెందిన గ్రేహౌండ్స్ జూనియర్ కమెండో ఆది ప్రవీణ్ కుటుంబాన్ని గోషామహల్ స్టేడియం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఆది ప్రవీణ్ భార్య రాథోడ్ లత, కుమారులు ఆది హర్ష, ఆది వివాన్‌లకు పోలీసు స్మారక చిహ్నం జ్ఞాపికను అందించారు. ఆది ప్రవీణ్ భార్య లతకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. ఎక్స్‌గ్రేషియా పెంపుపై సీఎంకు ధన్యవాదాలు పోలీసు అమరుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంచుతున్నట్టు ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.గోపిరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మానిటరి కమిటీ మెంబెర్ కు సన్మానం





**ఏటూరునాగారం, అక్టోబర్22( అఖండ భూమి ):** ఎస్.జి.టి ప్రభుత్వ ఉద్యోగాలు సాదించిన, ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా సనార్కని రాంబాబు ఎన్నికైనందున ప్రతిభను అభినందించి శాలువాతో సన్మానించిన నేతకాని కుల సంఘం నాయకులు.మంగళవారం నేతకానీ కుల సంఘం జిల్లా నాయకులు కొండగొర్ల పోషయ్య ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలో సునార్కని రజిత %D/O% బక్కయ్య, %DSC% ఎస్జిటి కుమ్మరి చంద్రశేఖర్ %S/O% సమ్మయ్య ఎస్జిటి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటింగ్ కమిటీ మెంబర్ గా సునార్కని రాంబాబు ఎన్నికైనందుకు నేతకాని నాయకులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నేతకాని కుల సంఘం జిల్లా నాయకులు కొండగొర్ల పోశయ్య గారు మాట్లాడుతూ...ఎస్జిటి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబెర్ గా ఎన్నికైనందున వారి ప్రతిభ కష్టాన్ని గుర్తించి వారిని అభినందించి శాలువాతో సన్మానించడం జరిగిందని నేతకాని కులం విద్యార్థులు ఎంతో ప్రతిభ గల వారిని ఇంకా ఉన్నత చదువులలో ఎదగాలని, ఇంకా నేతకాలని కుల సంఘం నుండి చాలామంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నేతకానీ కుల సంఘం నాయకులు సునార్కని నారాయణ,దుర్గం రమణయ్య,కావిరి చినికృష్ణ,సునారకాని బక్కయ్య,కుమ్మరి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ కుమ్మరి చంద్రబాబు,గోగు మల్లయ్య,సునార్కని నర్సింహరావు,బెడిక మల్లయ్య, కావిరి మొండయ్య,జాడి దుర్గారావు,జనగాం భాస్కర్,జాడి సత్యం,కుమ్మరి చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాల 2023 వ సంవత్సర నిధులు విడుదల

### మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



**ఏటూరునాగారం, అక్టోబర్22( అఖండ భూమి ):** మంగళవారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణం యందు గోవింద్ నాయక్ మాట్లాడుతూ, గత సంవత్సరం ఫిబ్రవరి- 2023 లో జరిగిన సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవ వేడుకలకు సంబంధించిన నిధులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 18,04000 రూ. ఇటీవల విడుదల కాబడినాయి.కనుక ఈ నిధులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ప్రస్తుత 6 గురు కలెక్టర్ లకు (ములుగు,భూపాలపల్లి,మహబూబాబాద్,జనగాం,వరంగల్ మరియు హన్మకొండ) వారి ఖాతాలలో జమ కావడం జరిగింది.కనుక లంబాడా సహోదరులు జయంతి ఉత్సవాల కొరకు నిధులు ఖర్చుపెట్టిన వారు ఇట్టి డబ్బులను రేపు తమ తమ కలెక్టర్ కార్యాలయంలో గౌరవ జిల్లా కలెక్టర్లను కలిసి ఈ నిధుల యొక్క ఉపస్థితిని తీసుకోగలరని ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లంబాడ ఐక్యవేదిక అధ్యక్షులు ములుగు జిల్లా అధ్యక్షులు భూక్య సోమ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో లంబాడ సోదరులు పోరిక సునీల్ కుమార్,అజ్మీర దేవ్ సింగ్,కుమార్ పాడ్య,రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీమ్ విగ్రహ ఆవిష్కరణ, సభను విజయవంతం చేద్దాం

### వట్టం ఉపేందర్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు



**ఏటూరునాగారం, అక్టోబర్22( అఖండ భూమి ):** ఏటూరునాగారం ఐటిడిఏ కేంద్రంలోని మంగళవారం విలేకరుల సమావేశంలో వట్టం ఉపేందర్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మండల కేంద్రం ఆకులవారి గణపురం వై జంక్షన్ లో గురువారం కొమురం భీమ్ విగ్రహం ఆవిష్కరణ చేయడం జరుగుతుంది. ఈ యొక్క ఆవిష్కరణ సభకు డాక్టర్ మంత్రి ధనసరి సీతక్క, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి విక్రమ్ మాండవి బీజాపూర్ ఎమ్మెల్యే,చత్తిస్ ఘడ్ ఛత్తిష్ ఘడ్, రేగం మత్స్యలింగం అరకు ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఆదివాసి ప్రజానికం, ఉద్యోగ, విద్యార్థి, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో పొదెం కృష్ణ ప్రసాద్ టి డబ్ల్యూ యూ వి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,కోటె రవి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పోడెం రత్నం తుడుందెబ్బ జాతీయ కో- కన్వీనర్, పోడెం బాబు తుడుందెబ్బ కో- కన్వీనర్,చింత కృష్ణ రాష్ట్రప్రచార కార్యదర్శి, వట్టం జనార్ధన్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు,చందా మహేష్ తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆలం రాంబాబు తుడుందెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 25న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయండి

**సిఐటీయు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 అఖండ భూమి):** అక్టోబర్25న చలో సి డి ఎం ఎ రాష్ట్ర మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు కామారెడ్డి మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు కే రాజనర్సు. ఎం డి మహిబూబ్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందిని పర్మనెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, అక్టోబర్ 25న చలో హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది కార్మికులు పాల్గొంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని కనీస వేతనం అమలు చేస్తామని ఎలక్షన్ ముందు తెలిపారని, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఇప్పటికీ మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనాలు కానీ అమలు కాకపోవడంతో ఈనెల 25న చలో సి డి ఎం ఏ హైదరాబాద్ మున్సిపల్ కార్మికులు ధర్నా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీసం వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, కార్మికుడు మరణిస్తే దహణ సంస్కారులకు 30 వేల రూపాయలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలురూపాయలు ఇవ్వాలని, వారి ఇంట్లో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని, కార్మికులకు అందించే రైన్ కోట్లు, సెటర్లు, సబ్బులు, నూనెలు, ఇతర సామగ్రిని పూర్తిస్థాయిలో అందజేయాలని, కేటగిరి వైజ్ గా జీతాలు పెంచాలని, డ్రైవర్లకు అందరికీ కేటగిరి వారిగా ఇవ్వాలని, అలాగే వాటర్ వర్క్స్ సిబ్బందికి స్కిల్స్ వేతనం అమలు చేయాలని, న్యాయమైన డిమాండ్ల కోసం హైదరాబాదులో ధర్నా ఉంటుందని, వారు తెలియజేశారు. ఈ ధర్నా అనంతరం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుంటే మున్సిపల్ కార్మికులు చేసే పోరాటాలు కానీ నిరసన కార్యక్రమాలకు కానీ అవసరమైతే సమ్మెకు పోవడానికి సిద్ధంగా ఉన్నారని, ముందుగానే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, దీనికి ప్రభుత్వం దే బాధ్యత అవుతుందని, వారు తెలియజేశారు.ఈ ధర్నాకు వెళ్లడానికి మున్సిపల్ కమిషనర్ మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, అందజేసిన వారిలో రాజనర్సు ఎండి మహబూబ్ ఉన్నారు.

# ఒకే దేశం, ఒకే ఎన్నిక, మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించండి

### సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**సూర్యాపేట, అక్టోబర్ 22,(అఖండ బూమి):** పార్లమెంట్,రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలు ( జమిలి ఎన్నికలు ) జరగాలన్న రా%శీ% నాథ్ కోవింద్ కమిటీ సిఫారసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్ లో "జమిలి ఎన్నికలను వ్యతిరేకించండి"అనికోరుతూ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ జమిలి ఎన్నికల వలన డబ్బు చాలా ఆదా అవుతుందని, పదేపదే ఎన్నికల వలన అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని వస్తలేని వాదనను బిజెపి చేస్తుందన్నారు. జమిలి ఎన్నికల నమూనాను అమలు జరిపితే రాజ్యాంగం యొక్క రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం, సమైక్య విధానాలు దెబ్బతింటాయన్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవ నంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి ఉదయించేందుకు దారితీస్తుందన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం పడిపోయి శాసనసభ రద్దు చేయాల్సి వస్తే మిగతా కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నిక నిర్వహించబడుతుందని, రాజ్యాంగంలో, ప్రజలు ఐదేళ్ల కాలానికి తమ ప్రతినిధుల్నిప్రజలను ఎన్నుకునే హక్కు పొందపరిచిందనిఅన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనలపై కోవింద్ సిఫారసుల వలన ఈ హక్కు ఉల్లంఘున కు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదు అని చెప్తు వస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది అన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు యాక లక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకన బోయినశేఖర్, చిన్నపంగా నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, నాయకులు మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల యొక్క అభిరుచులు తెలుసుకొని వారి పట్ల తల్లిదండ్రులు జాగ్రత వహించాలి

### పాఠశాల నుండి పరిపోయిన బాలుడిని బందువులకు అప్పగింత ఎస్సై తాజుద్దీన్



**ఏటూరునాగారం, అక్టోబర్22( అఖండ భూమి ):** పిల్లల యొక్క అభిరుచులు తెలుసుకొని వారి పట్ల తల్లిదండ్రులు జాగ్రత వహించాలి. ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు మండల కేంద్రంలో మంగళ వారం స్పోర్ట్స్ పాఠశాల ఏటూరు నాగారం నుండి ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్ల గూడెం గ్రామానికి చెందిన జజ్జరి సుమలత. ఆనంద్ ల కంటే కుమారుడు ముకేష్ 11 సం రాలు. పాఠశాల నుండి పరిపోయిన బాలుడిని బందువులకు పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.బాలుడు తేదీ 21/10/2024 న తల్లి పిల్లాడిని పాఠశాలకు తీసుకొని వచ్చి పాఠశాలలో అడ్మిషన్ చేయి%శీ%చి తిరిగి ఇంటి కి వెళ్లడం జరిగింది. పిల్లవాడు చదువు కోవడం ఇష్టం లేక పాఠశాలలో ఉదయం పూట అల్పాహారం తీసుకోని ఎవరికీ తెలియకుండా పాఠశాల నుండి బయటకి వచ్చి జాతీయ రహదారిపై పరిపోతుండగా అటూగా కానిస్టేబుల్ అజయ్ కి కనిపించడంతొ పోలీసు స్టేషన్ తీసుకొని వచ్చి బాలుడి యొక్క సమాచారం తల్లి తండ్రుల కు పాఠశాల వారికి తెలిపి వారి బందువు చింత హరికృష్ణ కి అప్పగించడం జరిగింది.

**పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత వహించాలి**

పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత వహించాలిని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల యొక్క అభిరుచులు తెలుసుకొని వారికి ఇష్టం ఐతేనే దూర ప్రాంతాలలో పాఠశాలకు పంపించాలి అన్నారు పిల్లల ఇష్టాలను గౌరవించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని అన్నారు.. దూర ప్రాంతాల్లో చదవడం మీ యొక్క పిల్లలకు ఇష్టం లేకపోతే బలవంతంగా పిల్లలను పాఠశాలలకు పంపిస్తే ఈ విధంగా పాఠశాల నుండి బయటకి వచ్చి పారిపోవడం జరుగుతుందన్నారు.పిల్లల యొక్క ఇష్ట ఇష్టాలు తెలుసుకొని గౌరవించి వారికి నచ్చజెప్పి మంచి మార్గంలో ప్రయాణించే విధంగా వారికి తెలపాలన్నారు. పాఠశాల నుండి పారిపోతున్న విద్యార్థిని గుర్తించి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చిన కానిస్టేబుల్ అజయ్ ని ఎస్సై ఈ సందర్భంగా అభినందించారు.

# ఫోన్ పోతే ఆందోళన వద్దు

**సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్**
**మొబైల్ ఫోన్ పోయిన,చోరీకి గురైనా www.ceir.gov.in CEIR అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి**
**సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు.**
**పోగొట్టుకున్న,చోరీకి గురైన మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత.**





**ఏటూరునాగారం, అక్టోబర్22( అఖండ భూమి ):** ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి మొబైల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే %CEIR% పోర్టల్ ( %https://www.ceir.gov.in% ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి %జజు×=% వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని %CEIR% వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో %జజు×=% ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా %IMEI% నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.

**ఫోన్ల రికవరీ**

మండలాల్లోని ఫోన్ల రికవరీ మిస్సింగ్ చోరీకి గురైన బాధితులు బాధితుల మిస్సింగ్. చోరీలకు గురి అయిన ఫోన్లను %SEIR% పోర్టల్ ద్వారా బాధితుల ఫిర్యాదు ఆధారంగా ఫోన్ లను ట్రేస్ చేసి రికవరీ చేసి గుర్తించి. బాధితులకు అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై ఎస్ కే తాజుద్దీన్. బాధితులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (అఖండ భూమి):** భారతీయ జనతా గిరిజన మోర్చా ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జల్-జంగిల్-జమీన్ అని నినదించి ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన కొమురం భీమ్ జయంతి సందర్భంగా మహనీయుడి చిత్ర పటానికి పూల మాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు నవీన్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల ఆరాధ్యదైవం కొమరం భీమ్ అని ఆ మహనీయుని ప్రతి గిరిజన బిడ్డ మరవడు అని అన్నారు. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడని. ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని,అన్ని రకాల నిజాం అధికారాలను న్యాయస్థానాలు, చట్టాలు తోసిపుచ్చాడనీ, అతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడనీ, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ భూమి. అడవి.నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడనీ గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకుడు రవి, బాలు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్ ఎన్నిక




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (అఖండ భూమి);** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కామారెడ్డి జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలో జరిగాయి. ఈ మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కార్యదర్శిగా కందూరి చంద్రశేఖర్ ను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎస్.వెంకట్ గౌడ్ ,మోతీరాం, ,కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులుగా రవీందర్, ,సురేష్ గొండ, ముదాం అరుణ్, రేణుక, ,ఖలీల్, అజయ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అఖండ భూమి

బుధవారం 23-10-2024

## ములుగు జిల్లాలో నకిలీ పాస్ పుస్తకాల కలకలం




**ములుగు ,అక్టోబర్22( అఖండ భూమి ):** పోడు భూముల పేరుతో నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసిన కొందరు వ్యక్తులు నకిలీ పోడు భూమి పాస్ పుస్తకాల పై దర్యాప్తు మొదలు పెట్టిన ఫారెస్ట్ అధికారుల విచారణలో విస్తూపోయే నిజాలు జిల్లా కలెక్టర్,ఐటీడీఏ అధికారి,జిల్లా అటవీ శాఖ అధికారుల సంతకాలతో నకిలీ పాస్ పుస్తకాలు తయారీ నకిలీ పాస్ పుస్తకాల ద్వారా పలు బ్యాంకులో రుణాలు పొందిన వైనం.

## ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఆర్ రమేష్

### ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల నియామక పత్రం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 22 (అఖండ భూమి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 26వ. వార్డుకు చెందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ ఎస్ ఆర్ రమేష్ ముదిరాజ్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంగళవారం నియామకమయ్యారు. హైదరాబాదులోని ఎంపీ ఈటెల రాజేందర్ నివాసంలో జిల్లా అధ్యక్షుడు యాసాడ నర్సింగ్ అధ్యక్షతన ఈటెల రాజేందర్ ఎస్ ఆర్ రమేష్ కు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నిజామాబాద్ జిల్లా ముదిరాజ్ ముద్దుబిడ్డ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆర్ రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ముందుగా ఎంపి ఈటల రాజేందర్. యాసాడ నర్సింగ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ. ముదిరాజ్ అభివృద్ధికి కృషి చేస్తానని. అందరి సహాయ సహకారాలతో. అందరిని కలుపుకొని. కుల పెద్దల సలహాలు సూచనలు పాటిస్తూ పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈయన వెంట షీలా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పెండింగ్ లో ఉన్న 4 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి

### బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నేత లింగయ్య యాదవ్




**సూర్యాపేట, అక్టోబర్ 22,(అఖండ బూమి):** గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో 4 వేల కోట్ల ఉన్న ఫీజ్ రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి కొత్త బస్టాండు బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీతో మహాధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భగా లింగయ్య యాదవ్ మాట్లాడుతు ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థుల స్కాలర్షిప్లు రాక యజమాన్యాలు విద్యార్థుల ఇబ్బందులకు గురిచేస్తున్నారు . అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సొంత భవనాలు లేక సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు అల్లాడుతున్నారు తక్షణమే ప్రభుత్వాలు సొంత భవనాలు కట్టించి అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నెలనెలా పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అదే విధంగా విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర సచివాలయనీ ముట్టడిస్తం అని హెచ్చరిస్తున్నాం .ఈ కార్యక్రమం లో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేశ్ చారి జిల్లా కన్వీనర్ బయ్య రాజేష్ , జిల్లా కార్యదర్శి పరల సాయి కుమార్, పెంపహాడ్ మండల అధ్యక్షుడు దుబాయ్ మల్లేష్ యాదవ్, లింగంపల్లి మధుకర్, అధిల్ భాయ్, విద్యార్థులు ఏర్పుల గౌతమి ,అనూష, జటంగి బావిత, ప్రణవి ,శైలజ ,మహేశ్వరి, శాన్వి శారద సౌజన్య సోనీ గణేష్ తదితర విద్యార్థులు పాల్గొని ర్యాలీ ,ధర్నాని విజయవంతం చేశారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ సద్వినియోగం చేసుకోండి

## మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్

**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 22( అఖండ భూమి ):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మన ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో అది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి సాధ్యమని మాజీ రాష్ట్ర గిరిజన మంత్రివర్యులు కిడారి శ్రవణ్ కుమార్ ఆనందం వ్యక్తం పరుస్తూ ఈ ఏడాది దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనుంది. అలాగే ప్రతి నాలుగు నెలలు లబ్ధిదారులు ఒక సిలిండర్ ఏడాదికి మూడు ఉచితంగా పొందవచ్చు అని ఆయన అన్నారు. ప్రస్తుతం సిలిండర్ ధర 876గా ఉండగా ఇందులో రాయితీ 25 జామ అవుతుంది.



మిగతా 851 ను సిలిండర్ బుక్ చేసుకున్న లబ్ధిదారుల ఖాతాల్లో కూటమి ప్రభుత్వం జామ చేయనుంది. ఈ నెల 24 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టేలా దీపావళి నుంచి సరఫరా చేసేలా సమాలోచనలు ప్రభుత్వం చేస్తుంది. కాబట్టి ప్రతి ఒక్క కుటుంబ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను.

## ఏడాదికి రూ.2,684 కోట్ల ఖర్చుతో ఉచిత గ్యాస్ సిలిండర్లు

### ఎనిబెర అనూష సర్పంచ్




యర్రగొండపాలెం అక్టోబర్ 22 (అఖండభూమి): త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో దీపంతో దీపావళి - మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి కానుకగా ఉచితంగా గ్యాస్ సిలిండర్ అక్టోబర్ 24వ తేదీ నుంచి బుకింగ్, 31వ తేదీ నుండి సరఫరా సూపర్ 6 హామీల అమలుకు శ్రీకారం !! ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు.ఏడాదికి రూ.2,684 కోట్ల ఖర్చుతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ.ఎనిబెర అనూష సర్పంచ్ దూపాడు గ్రామ పంచాయిత్

## ప్రతి ఇంటిపై టిడిపి జెండా ఎగరవేయడమే లక్ష్యం

### శిక్షణ సమావేశంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి




**వేపాడ అక్టోబర్ 22 (అఖండభూమి):** లక్కవరపుకోట లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు , పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బూత్, క్లస్టర్ ఇన్చార్జిల శిక్షణ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై శ్రేణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ప్రజల సంక్షేమ, కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, నియోజకవర్గంలో బలమైన శక్తిగా తెలుగుదేశం పార్టీ నిర్మాణం జరిగేలా శ్రేణులంతా కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గంలో 80,000 సభ్యత్వం నమోదు చేయాలని పార్టీ తమకు నిర్దేశించిందని , పార్టీ నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి శ్రేణులతో కలిసి సన్నద్ధమవు తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం బోర్డు మెంబర్ ఇందుకూరి సుధారాణి , రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సి ఆర్ ఆర్, ఎం.ఆర్ ఆర్ రూపాయలతో నియోజకవర్గంలో రోడ్డు నిర్మాణ పనులు











### వెంకటాపూర్ / గోవిందరావు పేట /తాడ్వాయి

### 21 కోట్ల 56 లక్షల

### డిసెంబర్ 9 లోగా రైతులందరికీ రుణమాఫీ.

### పొలం బాట కార్యక్రమంలో పొలాలకు రోడ్లు ఏర్పాటు.

### విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా, అక్టోబర్22( అఖండ భూమి ):** దములుగు నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులు చేయవలసిన రోడ్లకు 21 కోట్ల 56 లక్షల సి ఆర్ ఆర్, ఎం.ఆర్ ఆర్ రూపాయలతో మంజూరు చేసి పనులను ప్రారంభించడం జరిగిందని, ఈ సంవత్సరం డిసెంబర్ 9 లోగా రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలన్నీ మాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్ కలసి మంగళవారం వెంకట పూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో కంప్యూటర్ ల్యాబ్, (సి ఎస్ ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యం) 10 కంప్యూటర్ల తొ ప్రారంభించారు. అనంతరం గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి మండలాల్లో 21 కోట్ల 56 లక్షల సి ఆర్ ఆర్, ఎం.ఆర్ ఆర్ రూపాయలతో 15 రహదారుల ప్రత్యేక మరమత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు నూతన పరిజ్ఞాన విద్యను నేర్చుకోవడానికి ప్రయత్నించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదని, ములుగు జిల్లాలో 176 మందికి ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడానికి అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని కులాల విద్యార్థినీ విద్యార్థులు ఒకే చోట విద్యను అభ్యసించడానికి ఇటీవల ఇంచర్ల గ్రామ సమీపంలో 125 కోట్ల రూపాయలతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఇబ్బందులు గురికాకుండా పంట పొలాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాలలో పాఠశాలల, ఆస్పత్రుల భవనాల నిర్మాణం కోసం అనుమతి ఇవ్వకపోవడంతో నూతనంగా అటవీ ప్రాంతంలో కంటైనర్ పాఠశాలను, ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. ములుగు నియోజకవర్గం 75 శాతం అటవీ ప్రాంతంతో కూడి ఉండడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతున్నదని, దీనిపై తాను స్వయంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేశానని తెలిపారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా విద్య వైద్యం మెరుగుపరచడంతో పాటు రోడ్డు సౌకర్యాలకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రవర్తనను ఆధారంగా చేసుకుని విద్యార్థులు ముందుకు పోతారని ఉపాధ్యాయులు మంచి పరివర్తన కలిగి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. గోవిందరావు పేట లో కల్యాణ లక్ష్మి చెక్కులను 13 మంది లబ్దిదారులకు, తాడ్వాయి రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులను 35 మంది లబ్దిదారులకు మంత్రి సీతక్క చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు, పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఈ ఓ పాణిని, మౌరిటెక్ ఐటి కంపని ప్రతినిధులు నందమోహన్, మనోజ్ కుమార్, హెడ్మాస్టర్ రాధిక, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఫరీద బేగం, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పొందిన లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యసనములపై - అద్భుతమైన బైబిల్ ఆధారిత కౌన్సిలింగ్ ట్రైనింగ్ ఒక దిన సెమినార్

### సూర్యాపేట డీయస్.స్పీ. జి రవి

### ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి

### రెవ. డా. యం. టైటస్ నిర్మల్ కుమార్

### లైఫ్ ఛాలెంజ్ ఇండియా,ఆంధ్ర , తెలంగాణా కో - ఆర్డినేటర్

### బిషప్ దుర్గం ప్రభాకర్

### సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు




**సూర్యాపేట, అక్టోబర్22, (అఖండ బూమి) :** సూర్యాపేట పట్టణ కేంద్రం నందు ఎల్ -షడ్డాయి (ఐ. పి. సి ) ప్రార్ధన మందిరం తాళ్లగడ్డ లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో యువత వ్యసనములపై - బైబిల్ ఆధారిత కౌన్సిలింగ్ ట్రయినింగ్ ఒక దిన సెమినార్ "లైఫ్ ఛాలెంజ్ - ఇండియా" ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధి గా సూర్యాపేట డి.యస్. పి. జి. రవి పాల్గొని మాట్లాడుతూ యువత ను సన్మార్గం లో నడిపించే ఈ ప్రోగ్రాం ను అభినందిస్తూ, మేము కూడా మా డిపార్ట్మెంట్ ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నామని, మేము చేసే ఈ పనిలో పాస్టర్స్ వారు కూడా ఈ అవగాహనా సదస్సు నిర్వహించడం ఎంతో హర్షనీయం అనీ అన్నారు.బిషప్ రెవ. డా. యం. టైటస్ నిర్మల్ కుమార్ మరియు యస్. క్రాంతి కుమార్ ఆంధ్రప్రదేశ్ %&% తెలంగాణా రాష్ట్రాల ట్రైనింగ్ కో - ఆర్డినేటర్ లు వ్యసనమలతో పోరాడే వారికి సహాయం చేద్దామా? రండి.దేశ యువతను కాపాడుకుందాం అనే ఆలోచన తో అద్భుతమైన ఒక దిన సెమినార్ మూడు ప్రాముఖ్యమైన అంశముల ద్వారా ట్రైనింగ్ వ్యసనము నుండి కోలుకొనుట, సంపూర్ణ రూపంతరం, శిష్య రికం ద్వారా మార్పు చెందుతారని అన్నారు ,నేటి భారతదేశంలో యవ్వనస్థులు మత్తు పదారర్ధములకు బానిసలై 19% యువకులు, 8% మహిళలు విచ్చలవిడిగా మత్తు పదార్ధములు, డ్రగ్స్, మద్యం, గంజాయి, గుట్కా సేవిస్తూన్నారని వీటి ద్వారా 60% నుండి 70% వరకు గృహహింసలు, విద్యార్థుల లో సెల్ ఫోన్ లకు బానిసలై అస్లీల దృశ్యాలు చూస్తూ,వారి బంగారు బౌషతును నిర్లక్ష్యం చేస్తూ పాడైపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో పాస్టర్స్ గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్ (డబ్ల్యూ.యం. ఈ )ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రల డైరెక్టర్,సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ సువార్త చర్చ్ ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రల కో - ఆర్డినేటర్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు సూర్యాపేట జిల్లా డి. యం. డబ్ల్యూ. సి. ఉపాధ్యక్షులు, రెవ. డా. జలగం జేమ్స్ సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు,రెవ. డా. బొక్క ఏలీయా రాజు, రెవ. డా. పంది మార్కు, పాస్టర్ కొండేటి లాజర్,పాస్టర్ ఉటుకూరి రాజు, పాస్టర్ గుంటూరు బాబు రావు,దాదాపు 55 మంది పాస్టర్స్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తరలివస్తున్న దాతలు

**తుగ్గలి అక్టోబర్ 22 అఖండ భూమి న్యూస్:** గత రెండు సంవత్సరాల క్రితం తండ్రిని రెండు రోజుల క్రితం తల్లిని కోల్పోయి విగత జీవులుగా మారిన ముగ్గురు ఆడపిల్లల కోసం లోకం తరలివస్తుంది. తుగ్గలి మండల పరిధిలోని మారెళ్ళ గ్రామం లో నివసించిన ఆంజనేయులు వారి భార్య లక్ష్మి వారి కుమార్తెలు జయశ్రీ (12) అంకిత (8) ఉష (5) మిగతాజీవుగా మారారు. తల్లిదండ్రులు లేని లోటు ఎలాగైనా తీర్చాలి అని వారి బాధలు తమ బాధలు అని తెలుసుకొని కొంతమంది అఖండభూమి వార్త పేపర్ కు స్పందించిన వివిధ గ్రామస్తులు తమకు తోచినట్టుగా సహాయం చేస్తూ వస్తున్నారు. స్పందించిన దాతలలో దాతలు దేవనకొండ మండలం నల్లచెలమల గ్రామ వాల్మీకులు 20,000 రూపాయలు బి కిష్టన్న, నరసింహుడు చెన్నకేశవులు, సుంకన్న. రాంపల్లి సాఫ్ట్వేర్ సర్వీస్ 5000, రాంపల్లి రవి బ్యాంక్ మేనేజర్ 5000, రామచంద్రుడు 5000, అనంతపురం ల్యాబ్ చంద్ర 500, హైదరాబాద్ మద్దికేర లక్ష్మన్న 1500, పత్తికొండ శంకర్ రెడ్డి 2500, నల్లబోతుల గంగాధర్ 3116, నరసింహుడు1000, చంద్రన్న 500, నాగేశ్వరరావు 1000 అనాధ అయినటువంటి పిల్లలకు అండగా నిలిచడం జరిగింది. అంతకు ముందు రోజు కూడా చాలామంది సహాయం కూడా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఈ విధంగానే స్పందించాలని ఈ చిన్నారులకు అండగా నిలిచాలని తల్లిదండ్రులు లేని లోటు తీర్చాలని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరుతున్నాం అని వారన్నారు. ఈ పిల్లలకు ఆర్థిక సహాయం అందించే వాళ్ళు 9949081540 ఈ నెంబర్కు ఫోన్ చేసి సహాయం చేయాలని మరల గ్రామస్తులు కోరారు.



## పలు గ్రామల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం






### వ్యవసాయ అధికారి కె. వి. శేషారెడ్డి స్టాఫ్ రిపోర్టర్

**యర్రగొండపాలెం అక్టోబర్ 22 (అఖండభూమి):** యర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లి, కాశీకుంట తాండ గ్రామల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్ కె వి వై, రాఫార్ పథకము 2024-25 క్రింద రైతు సేవా కేంద్ర పరిధిలో రైతులకు వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి కె. వి. శేషారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలు, ఈ పంట ప్రాముఖ్యత గురించి వివరించారు.డి. ఆర్. సి. వ్యవసాయ అధికారి వి. వి. శేషమ్మ మాట్లాడుతూ వరి, కంది, మినుము, ప్రత్తి, పొగాకు పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువులు, జీవ శిలీంధ్ర నాశినులు మరియు ప్రస్తుత వర్షాలకు వివిధ పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.ఉద్యానాధికారి పి. ఆదిరెడ్డి మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలు, పంటలలో చీడ పీడల నివారణ గురించి వివరించారు.అనంతరం వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించిన శిక్షణా కరదీపికను రైతులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో కాశీకుంట తండా సర్పంచ్ యం.శాంతి భాయ్ , ఎక్స్ . జెడ్పీ టీసీ యం.మంత్రు నాయక్,ఎఇఒ మాల్యాద్రి రెడ్డి , ధనేశ్వర్ నాయక్, విఎఎ స్వాతి బాయ్ మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కొయ్యూరు మండలం లో ఆధార్ శిబిరాలు

ఎ.పి.ఎ.బాలమురళీ



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి )అక్టోబర్ 22:** మండలంలో వివిధ సచివాలయంలో ఈ నెల 25 వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పరిపాలన అధికారి. ఏ బాలమురళీ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారందరూ ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకునేందుకు అవకాశం ఉందని ఆయన అన్నారు ఈ ఆధార్ శిబిరాలు మండలంలో బూదరాళ్ల, రాజేంద్రపాలెం, రేవళ్లు, మంప గ్రామ సచివాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు ఆధార్ కార్డులో మార్పులు చేర్పులతో పాటు అప్డేట్ కూడా చేయించుకోవాలని ఈ సందర్భంగా బాలమురళి కృష్ణ తెలిపారు

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి

రాష్ట్ర జిసిసి చైర్మన్ ఎం వి వి ప్రసాద్



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 22:** గత వైసిపి పాలనలో అభివృద్ధిలో పూర్తిగానిర్వీర్యమైన గ్రామాలు రాష్ట్ర కూటమి ప్రభుత్వము ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో పూర్వ వైభవం వస్తుందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎం వివి ప్రసాద్ అన్నారు మంగళవారం మండలంలో రావణా పల్లి గ్రామంలో 30 లక్షల రూపాయలు నిధులతో 750 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారం చేపట్టినప్పటి నుండి ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని కాంక్షతో అనేక నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ముఖ్యంగా గిరిజన ప్రాంతానికి ప్రత్యేక చొరవ చూపి అధిక నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు గిరిజన ప్రాంత తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో మేరకు సూపర్ సిక్స్ పథకాలని ప్రారంభిస్తారని ఈ సందర్భంగా అన్నారు దీపావళి నుండి మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లో పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వంచేయడం జరిగిందని ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాకూరు లక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు కాకూరు చంద్రరావు స్థానిక కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## 26 న సభ్యత్వ నమోదు డ్రైవ్ అవగాహన సదస్సు

టీడీపీ సభ్యత్వంతో ప్రతి ఒక్కరికి భరోసా - 5 లక్షల ప్రమాద బీమా : ఎరిక్షన్ బాబు స్టాఫ్ రిపోర్టర్



**యర్రగొండపాలెం అక్టోబర్ 22 (అఖండభూమి):** యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఈ నెల 26 నుండి జరగబోయే సభ్యత్వ నమోదు డ్రైవ్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ మాబు బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్ లకు సభ్యత్వ నమోదు, లాభాలపై అవగాహన కల్పించారు.ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని, అలాగే 10 వేల రూపాయలను మట్టి ఖర్చుల కింద తెలుగుదేశం పార్టీ అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త వారి కుటుంబ సభ్యులకు ఈ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.కార్యక్రమంలో 5 మండలాల టీడీపీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎరువులు పురుగుమందులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలి

రైతు సాధికార సంస్థ స్టేట్ ఆఫీసర్ గోపికృష్ణ



**శృంగవరపుకోట అక్టోబర్ 22 (అఖండభూమి):** మండలంలోని వినాయక పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను రాష్ట్ర సాధికార సంస్థ అధికారి గోపికృష్ణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం ఎంతో మేలని అలాగే ఖర్చు తక్కువతో అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. అలాగే ఇంటి ఆవరణ కిచెన్ గార్డెన్స్ వేసుకుంటే ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు లభిస్తాయి అన్నారు. అలాగే రైతులు వరిగట్లపై ఏ గ్రేడ్ మోడల్, ఏటీఎం మోడల్ వేయడం వల్ల వరి పంటకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఆర్డినేటర్ ప్రకాష్, కొత్తవలస డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి విజయ, మండల వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర, గ్రామ సర్పంచ్ సన్యాసి నాయుడు, మహిళా సంఘం సభ్యులు, రైతు సాధికార సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాకలపూడి SC పేటలో అంగనవాడి స్కూల్ పిల్లలు ఆడుకునే ఆట స్థలాన్ని పంచాయతీ పరం చేయటానికి ప్రయత్నిస్తున్న EO పాండురంగారావు



**కాకినాడ జిల్లా : అక్టోబర్ 22 (అఖండ భూమి ):** వాకలపూడి గ్రామపంచాయతీ పరిధిలో గల ఎస్సీ పేటలో బహిర్భూమి గత 40 సంవత్సరాలుగా ఎస్సీ పేటలో పిల్లలు ఆట స్థలంగానూ అంగన్ వాడి స్కూలు మరియు పిల్లలు ఆట స్థలంగానూ ఉపయోగించుకుంటూ ఉన్నారు గత ప్రభుత్వంలో ఆ స్థలంలో వాటర్ ట్యాంక్ కట్టాలని నిర్ణయంతో ఒక తీర్మానం చేయడం జరిగింది దానిని ఎస్సీ పేటలోని పెద్దలు యువకులు అందరూ కలిసి అడ్డుకుని వాకలపూడిలో అనేక మిగులు భూమి ఉండగా ఎస్సీ పేటకు చెందిన ఈ కొంచెం భూమిలో మాత్రమే ఎందుకు కడుతున్నారని ప్రశ్నించగా దానిని అక్కడితో ఆపడం జరిగింది ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి అదే ప్రయత్నంతో ఇప్పుడు వాటర్ ట్యాంక్ కట్టడానికి పనులు ప్రారంభిస్తున్నారు ఎస్సీ పేటకు చెందిన పెద్దలు యువకులు అందరూ కలిసి పేటకు చెందిన కొద్ది భూమిని వాటార్ ట్యాంక్ నిమిత్తం పంచాయతీ వారు తీసుకుంటే అంగనవాడి స్కూల్ పిల్లలు ఆడుకునే స్థలం లేకుండా పోతుందని ట్యాంక్ కట్టడానికి అనేక స్థలాలు ఉన్నాయని వాటిని మేము చూపిస్తాము ఆ స్థలాలను ఉపయోగించాలని వాపోతున్నారు కానీ ఈవో పాండురంగారావు సొంత నిర్ణయం మేరకు ఎస్సీ పేటలోని ఈ వాటర్ ట్యాంక్ కట్టాలని పట్టుదలతో పనులు ప్రారంభిస్తున్నారు. దీనిపై న్యాయపరమైన పోరాటానికి కూడా మేము సిద్ధంగా ఉన్నాం ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాతా సుబ్రహ్మణ్యం, దీఎఖీ జిల్లా కన్వీనర్ మరియు పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి బుల్లి రాజు వాకలపూడి ఎస్సీ పేట పెద్దలు జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది మీ సుబ్బు భాయ్ బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు.

## అవినీతికి పాల్పడ్డ పాడేరు ఇండియన్ గ్యాస్ అధికారులను సస్పెండ్ చేయాలి

గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు దిసరి సతీష్



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 22:** ఉచిత గ్యాస్ ఈ కేవైసీ పేరుతో పాడేరు ఇండియన్ గ్యాస్ అధికారులు 100 రూపాయల పైపును 200 రూపాయలకు అక్రమంగా ఆదివాసుల నుండి వసూలు చేస్తున్నారని తక్షణమే పాడేరు ఇండియన్ గ్యాస్ అధికారులను సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు దిసరి సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్నసూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత గ్యాస్ కోసం ఈకవైసీ చేయడం మంచిదే అయినా పాడేరు జిల్లా నడిబొడ్డున ఐటీడీఏ కలెక్టర్ కార్యాలయాలకు ఆ మూడు దూరంలో ఉన్న గ్యాస్ గోడౌన్ లో మాత్రం అనేక అక్రమాలు జరుగుతున్న అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను ఐటిడిఏ అధికారులు వెనుక వేసుకుని రావడం బాధాకరమన్నారు వీటిని బట్టి చూస్తే ఐటిడి అధికారులే అవినీతికి ప్రోత్సహిస్తున్నారని అనుమానం కలుగుతుందని అన్నారు పద్ధతిలో గ్యాస్ పైపులు అమ్మాలి తప్ప అదనంగా ఒక్కొక్క లబ్ధిదారుల నుండి 100 రూపాయలు వసూలు చేయడం చూస్తుంటే ఎవరి కోసం ఉందో అర్థం కాని పరిస్థితిలా ఉందని ఆయన అన్నారు పాడేరు ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో సుమారు 9000 మంది లబ్ధిదారులు ఉన్నారని వాళ్ళ అందరి నుండి అదనంగా వంద రూపాయలు వసూలు చేయడం చాలా దుర్మార్గం అని అన్నారు గతంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు కూడా 2000 రూపాయలు వసూలు చేసిన అవినీతిపరులను ఐటిడి అధికారులు వెనకేసుకుని రావడం చాలా బాధాకరమని అన్నారు సూపర్ సిక్స్ హామీని అభివృద్ధి చూసుకొని అక్రమ పశువులకు పాల్పడుతున్న పాడేరు ఇండియన్ గ్యాస్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దీనిపై జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించాలని ఆయన డిమాండ్ చేశారు

## విద్యార్థులకు ఉపాధ్యాయుడిని నియమించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యం

వేలకు వేలు ఫీజులు చెల్లిస్తున్నా ఉపాధ్యాయుడిని నియమించకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం...

### యాజమాన్యాన్ని ప్రశ్నించిన తల్లిదండ్రులు

**తుగ్గలి, అక్టోబర్22 అఖండ భూమి న్యూస్, :** మండలకేంద్రమైన తుగ్గలిలో ఉన్న నోవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిని నియమించడంలో యాజమాన్యం అలసత్వం వహిస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకుచేరుకుని యాజమాన్యంతో మాట్లాడారు. పాఠశాలలో గత రెండు, మూడు నెలల నుండి 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ టీచర్ లేకపోవడంతో విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరో నాలుగు నెలల్లో పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలు బాగా చదువుకోవాలని ప్రయివేట్ పాఠశాలలో వేలకు వేలు ఫీజులు చెల్లించి చేర్పించామన్నారు. తీరా చూస్తే ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు లేకపోవడంతో చదువులో వెనక బడ్డారన్నారని వాపోయారు.

**- పాఠశాల హెచ్ ఎం వివరణ**




పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడి నియామకం చేపట్టక పోవడంపై స్కూల్ హెడ్ మాస్టర్ తిప్పయ్యను అడగగా.... ఇంతకు మునుపు ఉన్న ఇంగ్లీష్ సబ్జెక్టు బోధిస్తున్న ఉపాధ్యాయుడికి జాబు రావడం తో ఇక్కడి నుండి వెళ్ళిపోయారన్నారు. అప్పటినుండి ఇంతవరకు ఎవరు రాలేదని, తొందరలోనే పిల్లలకు ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**- ఎంఈవో వివరణ**

ఈ విషయం పై ఎంఈఓ రమా వెంకటేశ్వర్లును అడగగా స్కూల్ యాజమాన్యంతో మాట్లాడతానని తెలిపారు.

## వెన్నెల మరణానికి కారణమైన స్కూలు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

బీఎస్పీ కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య




**ఆలమూరు అక్టోబర్ 22 (అఖండభూమి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి గ్రామ పరిధిలోని చిలకలపాడు నివాసి పదవ తరగతి విద్యార్థిని చెక్కపల్లి వెన్నెల మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ వాదీ పార్టీ (బీఎస్పీ) కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య ఆలమూరు మండల పరిధిలో ఉన్న అధికారుల వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గుర్రపు కొత్తియ్య మాట్లాడుతూ మడికి గ్రామం శివారు చిలకలపాడు కు చెందిన చెక్కపల్లి వెన్నెల (తండ్రి బాబీ) చెముడులంక శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ ప్రైవేటు స్కూల్లో పదవ తరగతి చదువుతుందని, ఇటీవల కాలంలో దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వం అన్ని విద్యాలయాలకు సెలవులు ప్రకటించడం జరిగిందని, వెన్నెల చదువుతున్న శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ స్కూల్ యజమాన్యం వారు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవులు ఇవ్వని కారణంగా సదరు విషయంపై కోనసీమ జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయడం వల్ల ఆ స్కూల్ యాజమాన్యం వెన్నెలను పిలిచి జిల్లా కలెక్టర్ అధికారి వారికి ఫిర్యాదు చేసినందుకు గాను శారీరకంగా, మానసికంగా వేధించినందుకు పాపం వెన్నెల చాలా భయపడి, మనస్థాపానికి గురై వెన్నెల సొంత ఇంటి గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని తన తండ్రి సోషల్ మీడియా వేదికగా ఆయన బాధను వ్యక్తం చేస్తూ తెలియజేశారు అని కొత్తియ్య అన్నారు. కావున దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి న్యాయ విచారణ జరిపించి స్కూల్ మీద మరియు యాజమాన్యం మీద చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్ద రాజు, శ్రీను, బీఎస్పీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నీటి పర్వతమైన గిరిజన వ్యవసాయ రైతులు

ప్రభుత్వము అధికారులు ఆదుకోవాలంటున్న రైతాంగం



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 22:** పొట్ట దశలో ఉన్న వరి పంట నేలమట్టం కావడంతో గిరిజన వ్యవసాయ రైతులు కన్నీటి పర్వతమవుతున్నారు మండలంలో తీగల మెట్ట, గాంకొండ శరభన్నపాలెం తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా కురిసిన భారీ వర్షాలు ఈదురు గాలులు వీయ్యడంతో పొట్ట దశలో ఉన్న వరి పంట అంతా నేలకొరిగింది. ఆరుగాలం కష్టం పండించిన పంట చేతికి అందే వచ్చే సమయంలో ఈ విధంగా జరగడంతో రైతులంతా తాము చేసిన అప్పులు ఎలా తీర్చాలని ఆందోళన చెందుతున్నారు. వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు సైతం తీర్చలేని స్థితి తమకు ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి ఏఏ ప్రాంతాల్లో ఎంత మేర నష్టం ఏర్పడిందో పరిశీలన చేసి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి తమ గిరిజన రైతులను ఆదుకోవాలని లేకుంటే అనేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అతవ పాఠశాల సందర్శించిన మండల విద్యాశాఖాధికారి జి. జగదీశ్వర రావు



**వేపాడ అక్టోబర్ 22:**-మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అతవ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి జి జగదీశ్వరరావు మంగళవారం ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది.ముందుగా పాటశాల ప్రార్థనా నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం పాటశాల పరిసరాలు, తరగతి గదులు, టాయిలెట్స్, వంటగది పరిశీలించడం జరిగింది.అన్ని తరగతుల టైం టేబుల్స్, ఇయర్ ప్లాన్స్ పరిశీలించడం, విద్యార్థుల వర్క్ బుక్స్, తెలుగు,ఇంగ్లీష్,చదివించడం రాయించడం, అంకెలు, సంఖ్యలు, చతుర్విద ప్రక్రియలు చేయించడం , పిఎం పోషన్ శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాన్న బడిబోజనం ,ఉపాధ్యాయుల డైరీలు, లెస్సన్ ప్లాన్స్ , అన్ని రిజిస్టర్లు%ఽ% రికార్డులు పరిశీలించడం జరిగింది.విద్యార్థుల రైటింగ్ స్కిల్స్ మెరుగు పరచాలని, టెస్టింగ్ రిజిస్టర్ లో కొన్ని మార్పులు చేయాలని,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని,స్మార్ట్ టీవీ ప్రతిరోజూ వినియోగించాలని,లో కాస్ట్ నో కాస్ట్ టిఎల్ఎంఎక్కువగా వినియోగించాలని సూచించడం జరిగింది అంతరం ఉపాధ్యాయులతో రివ్యూ ఏర్పాటుచేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పాటశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సి ఆర్ పి లు డి.కోటేశ్వరరావు , కె. రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన తుగ్గలి నాగేంద్ర దంపతులు



**తుగ్గలి అక్టోబర్ 22 అఖండ భూమి న్యూస్:-** రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర మరియు తుగ్గలి మాజీ జడ్పీటిసి వరలక్ష్మి మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారని తెలిపారు. ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల గురించి మండలంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించినట్లు తెలిపారు.

## మెరుగైన వైద్యం అందించాలి అరకు ఎమ్మెల్యే రేగం మాత్యలింగం



**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 22( అఖండ భూమి ):** విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ లో మొన్న ఎలుగుబంటి దాడిలో గాయపడిన మండలం గుంట గన్నెల పంచాయతీ ఇత్తగూడ గ్రామానికి చెందిన కిల్లో కేష్ బో, లక్ష్మి లకు పరమర్శించిన అరకులోయ అసెంబ్లీ నియోజక వర్గం ఎమ్మెల్యే రేగం మాత్యలింగం గారు విలేకరులకు ఫోన్ చేసి మాట్లాడుతూ వారి యోగ క్షమాలు తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని కింగ్ జార్జ్ హాస్పిటల్ వైద్యులకు కోరడమైనది. అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతూ వారికి నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించగా అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కింగ్ జార్జ్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శివ నంద, ఎస్టీ సెల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంపత్,డా. అమ్మాజీ, డా. వెంకటరావు, డా.శాలిని, డా. లక్ష్మణ్ రావు,డా. నాగేంద్రబాబు,డా. నిఖిల్ మధుర్,అలాగే అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పడకేసిన పారిశుద్ధ్యం



**తుగ్గలి అక్టోబర్ 22 అఖండభూమి న్యూస్:** తుగ్గలి పరిధిలోని మామిళ్ళకుంట గ్రామంలో పారిశుద్ధ్యం గ్రామాల్లోని ప్రజలు తీవ్ర జ్వరాలతో డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్నారు. ప్రైవేటు దావఖానాలుకు పోయి లక్షల్లో ఖర్చులు పెడుతున్నారు. ఇంత జరుగుతున్న గ్రామ పంచాయతీ పాలకవర్గ మాత్రం గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టడం లేదు. సైడ్ డ్రైన్లు పూడిక తీయకపోవడంతో మురికి వాసన కంపు కొడుతుంది. దీంతో దోమలు పుట్టగొడుగుల పుట్టుక వస్తున్నాయి. చేసేది లేక గ్రామ ప్రజలు చాలా పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు మంచాలు పట్టి జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటు పాలకవర్గం అటు మండల అభివృద్ధి అధికారులు గ్రామాన్ని సందర్శించకపోవడంతో పాటు ఇటు వైద్య బృందం కూడా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తామే సొంత ఖర్చుతో బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసి చల్లుకుంటున్నమని వారు ఆవేదనతో తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## కొయ్యూరు తాసిల్దార్ గా ఎస్ ఎల్ వి ప్రసాద్ బాధ్యతలు



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 22:** కొయ్యూరు మండలం నూతన తాసిల్దార్ గా ఎస్ ఎల్ వి ప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన అల్లూరి జిల్లా జీకే వీధి మండలం లో తాసిల్దార్ గా విధులు నిర్వహించేవారని సాధారణ బదిలీల్లో భాగంగా ఉన్నతాధికారులు ఎక్కడకు బదిలీ చేయడం జరిగింది ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో తమ దృష్టికి వచ్చిన రెవెన్యూ సమస్యలు మండల రెవిన్యూ అధికారులు సహకారంతో పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు తాసిల్దార్ కు ముందుగా తాసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్ ను డిప్యూటీ తాసిల్దార్ కుమార్ స్వామి ఆర్ డిటి అప్పన్న తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రమాదవశాత్తు గోదావరిలో పడి వ్యక్తి మృతి



**కాట్రేనికోన అక్టోబర్ 22 (అఖండ భూమి):** మురమళ్ళ నుండి కుండలేశ్వరం ఏటుగట్టుపై ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు గోదావరి లో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కాకినాడకు చెందిన కాకర్ల ప్రసాదరావు (60) కాకినాడ నుండి కుండలేశ్వరానికి సమీపంలో ఉన్న చెరువుల వద్దకు ప్రతిరోజు వస్తుంటారు. దీనిలో భాగంగా సోమవారం తెల్లవారుజామున మోటార్ సైకిల్ పై చెరువుల దగ్గరికి వస్తుండగా ప్రమాదవశాత్తు వైర్ వద్ద పడిపోయారు. ఈయన నుండి సమాచారం లేకపోవడంతో బంధువులు వెతుకులాట ప్రారంభించారు. కొండలేశ్వరం వద్ద మృతదేహం లభించడంతో ప్రమాదం ఏ విధంగా జరిగింది అన్న తీరుపై ఆరా తీస్తున్నారు.

## మండల విద్యా శాఖ అధికారి సుడిగాలి పర్యటన





**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 22. (అఖండ భూమి ):** మండలంలోని పలు పాఠశాలలను మండల విద్యా శాఖ అధికారి ఎస్. సుందరరావు మంగళవారం పలు పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉపాధ్యాయులు పాఠ్యంశాలను బోడించేటప్పుడు తప్పనిసరిగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించాలని సూచించారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాలలే విద్యార్థులకు పునాది అని వారి భవిష్యత్తు మన చేతిల్లోనే ఉందన్నారు. విద్యార్థులచే టిఎల్ఎం తయారు చేసే విధంగా చూడాలని అన్నారు. పూరి పాకలో నడుస్తున్న పాఠశాలకు పక్కా భవనం మంజూరు చేయడానికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందని ఎంఇవో తెలిపారు. మండంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(టిడబ్ల్యూ ) మాలింగ వలస, గేదల బంద పలు పాఠశాలలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బోధన పై ఉపాధ్యాయులు దృష్టి సారించి వారి ఎదుగుదల కు కృషి చేయాలని ఎంఇవో సుందరరావు కోరారు.

## అంకాపూర్ జాతీయ రహదారిపై మహధర్నా




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 22 (ఖండభూమి):** సికింద్రాబాద్ లోని కొందరు మతోన్మాదులు ముత్యాలమ్మ గుడిపై దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం అంకాపూర్ గ్రామ హిందూ సమితి అధ్యక్షుడు సల్ల బోర్రయ్య ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. అనంతరం సల్ల బోర్రయ్య. ప్రముఖ న్యాయవాది జెస్సు అనిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాదులు హిందూ దేవాలయాలపై దాడులు చేసి హిందువులను రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారని అన్నారు. హిందువులు జాగ్రతమై ఇలాంటి దాడులను తిప్పి కొట్టాలని వారు. పిలుపునిచ్చారు. అన్ని మతస్తులు కలిసి ఉంటేనే దేశ అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం నిదేనని. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ముత్యాలమ్మ గుడి పై దాడి చేసిన మతోన్మాదులను. మరోసారి హిందూ దేవాలయాల వైపు కన్నెత్తి చూడ దానికి భయపడేలా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచండి బి విద్యార్థుల్లో విలువలు పెంచండి:శ్రీనివాసరావు ఎంపిడిఓ




**యర్రగొండపాలెం అక్టోబర్ 22 (అఖండభూమి):** మండలంలోని యంఇఓ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశం కార్యక్రమంలో యంపిడివో శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో అందరికీ అందుబాటులో వుండే పాఠశాలలు , విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ , అన్నివృత్తులలో కల్లా అత్యంత గౌరవం మరియు ఆదర్శవంతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తియనీ అందరూ మంచి విలువలతో ఆదర్శంగా వుండాలనీ , మీ పాఠశాలలకు వచ్చే విద్యార్థులపై ప్రేమానురాగాలే కాకుండా వారిలోమంచి విలువలు పెంచుతూ వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధవుంచాలన్నారు.ప్రస్తుతం వాతావరణ మార్పులననుసరించి సీజనల్ వ్యాధులు ప్రబలిపోయే అవకాశం వుంటుందనీ , అంటువ్యాధులు వ్యాపించే ఆవశ్యకత వుంటుందనీ ,పాఠశాలలో ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుని వెంటనే వైద్యులను సంప్రదించే చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు మంచినీటి సౌకర్యంలో సమస్యలుంటే తమదృష్టికి వస్తే పంచాయతీ వారితో పరిష్కరిస్తామన్నారు.యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాలలో 9 %డ%10 తరగతుల విద్యార్థులకు అపార్ (ఎ పి పి ఎ ఆర్) నంబర్ ప్రక్రియ రెండురోజులలో పూర్తిచేయాలనీ , యూ డైస్ లో పెండింగ్ లేకుండా పూర్తి చేయాలనీ తెలిపారు.డెట్టాల్ బనేగా స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించి ఫోటోలు అప్ లోడ్ చేయాలనీ , సర్టిఫికెట్ డౌన్ లోడ్ చేసంకోవాలనీ తెలిపారు.పాఠశాలలో ఆయాలు అందుబాటులో వున్నారనీ పరిశుభ్రతా , స్వచ్ఛతా కార్యక్రమంలో అమలు జరుపాలనీ , వంటగది తరగతి గదులు , పరిసరాలు పరిశుభ్రంగా వుండేటట్లు ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలనీ తెలిపారు.యంఇఓ 2 మల్లూనాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బయోమెట్రిక్ హాజర్ ప్రతిరోజూ ఉ.9 లోపు , సా .4 %జూఎ% తర్వాత వేయాలనీ , విద్యార్థుల హాజరు కూడా తప్పనిసరిగా వేయాలనీ ప్రతీరోజూ పెండింగ్ రాకుండా చూసుకోవాలన్నారు.ప్రతీరోజూ టాయిలెట్ గది ఫుటోలు , యం డి యం ఫుటోలు తప్పనిసరిగా యాప్ లో అప్లోడ్ చేయాలనీ తెలిపారు.కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రధానోపాధ్యాయులు , సి ఆర్ యం టీ లు , ఐ ఇ ఒర్ టీ లు పాల్గొన్నారు.

## గత వైసిపిప్రభుత్వం రైతాంగానికి అవసరమైన సాగునీరు వనరులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు

### మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్



**గొలుగొండ, అనకాపల్లి జిల్లా అక్టోబర్ 22 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో గత ఐదు సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన సాగునీరు వనరులను పూర్తి నిర్లక్ష్యం చేశారు. ఈ నిర్లక్ష్యం వలన పాత కృష్ణా దేవి పేట, ఏ ఎల్ పురం, నాగాపురం, కొంగ సింగి రైతులు జీవనాధారమైన బంగారు పేట కాలువ పూర్తిగా శిథిలావస్థకు గురు అయినది. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే ఆనకట్టు యొక్క తలుపులు కూడా పెట్టలేని దీనస్థితికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన సాగించిందని మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ఎద్దేవా చేశారు . కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాజీ జడ్పిటిసి వేణుగోపాల్ బంగారు పేట కాలువ సమస్యను స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లగా . ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా బంగారు పేట కాలువను పూర్వ వైభవంలా యథాస్థితికి రావటానికి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి స్పీకర్ అయ్యన్న ఆదేశించారు. వెంటనే ఇరిగేషన్ శాఖ జే ఈ రుత్తల రవి కిరణ్. మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ బంగారు పేట కాలవను పరిశీలించి ప్రణాళికను స్పీకర్ అయ్యన్న కు అందజేశారు. బంగారు పేట కాలువ సమస్య తెలిసిన వెంటనే స్పందించి రెండు లక్షల రూపాయలు మంజూరు చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు రైతాంగం మొత్తం హర్షం వ్యక్త పరుస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అధికారుల నిర్లక్ష్యానికి ఏడాది పూర్తి



### అధికారులు పరివేక్షణలు తప్ప సమస్య పరిష్కరించార

### గ్రీన్ మ్యాట్ కూడా వెయ్యలేని పరిస్థితిలో ఐటీడీఏ అధికారులు

**అల్లూరి జిల్లా, హుకుంపేట, అక్టోబర్, 22,(అఖండ భూమి ):** అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలోని స్పోర్ట్స్ మెట్రిక్,బాలికల వసతి గృహంలో గత ఏడాది సెప్టెంబర్ నెలలో,కురిసిన భారీ వర్షానికి వసతి గృహంలో భారీగా వర్షపు నీరు చేరడంతో ప్రహరీ గోడ కూలిపోయింది,అధికారుల నిర్లక్ష్యానికి ఏడాది పూర్తయిందని,ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు నాయకులు లింగమూర్తి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,వసతి గృహలకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు. రక్షణ గోడ ఇప్పటికీ నిర్మించక పోవడం దారుణం అన్నారు.బాత్ రూములకు ఎదురుగా ఉన్న గోడ లేకపోవడంతో బాలికలు స్నానాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పూర్వపు ఎటిడబులువో,ప్రస్తుత డీడీ రజినీ వారంరోజుల్లో గోడ నిర్మిస్తామని ప్రకటన చేసి,నేటికీ కనీసం పట్టించుకోలేదన్నారు.కారణంగానే గతంలో ఈ వసతి



గృహంలోనీ,విద్యార్థిని గర్భం దాల్చిందని వారు గుర్తుచేశారు. వసతి గృహాల్లో ఏదేని సంఘటన జరిగితే అధికారులు హడావుడి చేస్తున్నారే తప్పా ముందుచూపు చర్యలేమి లేదన్నారు. ఇప్పటికైన కూలిపోయిన గోడ తక్షణమే నిర్మించాలి,వసతి గృహాల్లోనీ బాలికలకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.కనిసం గ్రీన్ మ్యాట్ కూడా వెయ్యలేని పరిస్థితిలో ఐటీడీఏ విద్యాశాఖ అధికారులు ఉన్నారని మండిపడ్డారు.లేని పక్షంలో తీవ్ర ఆందోళన చేపడతామన్నారు.

## ఆదివాసీ ఉద్యమ కెరటం కొమరం భీమ్

### బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు

**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 22. (అఖండ భూమి )** ఆదివాసీ ఉద్యమ కెరటం కొమరం భీమ్ అని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు అన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో అయన పాల్గొని, కొమరం భీమ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ జల్, జమిన్, జంగల్ నినాదాలు గా,నిజాం నిరంకుశ పాలనా పై కొమరం భీమ్ ఉద్యమం నేటి యువతకు స్ఫూర్తి దాయకం అని అన్నారు,భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చరిత్రాత్మక మైనవని,ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీమ్ 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయారన్నారు . కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో



సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు అనీ అన్నారు,అయన పోరాట పటిమను గిరిజన యువత ఆదర్శం గా తీసుకోవాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు కురుస రాజారావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, నందోలి ఉమా మహేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, కిల్లో గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఖోఖో ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**పాల్వంచ,అక్టోబర్ 22(అఖండభూమి)** ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్.ఐ అండర్ 14, అండర్ 17 ఖోఖో ఆటల పోటీల్లో ఎంపికలో తెలంగాణ సాంఘిక సంక్షేమం గురుకుల పాఠశాల మరియు కళాశాల,మణుగూరు విద్యార్థులు ఎంపికయ్యారు.ఎంపిక అయిన వారిలో అండర్ 14 స్థాయిలో హర్షవర్ధన్ దినేష్ మరియు అండర్ 17 విభాగంలో రుషి,అభిలాష్ గణేష్ లు ఉన్నారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీసర నాగేశ్వరరావు ఫిజికల్ డైరెక్టర్ ఫిజికల్ డైరెక్టర్ బండి వినయ్ రెడ్డి,పిఈటి పి.చిన్నారావు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

అఖండ భూమి

బుధవారం 23-10-2024

# ఏపీలో మందుబాబులకు మరో శుభవార్త



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 22. (అఖండ భూమి ):** ఆంధ్రప్రదేశ్ లో మందుబాబులకు ఎక్సైజ్ శాఖ మరో శుభవార్త చెప్పింది. రూ.99కే క్వార్టర్ మద్యం ఉత్పత్తి పెంచినట్లు తెలిపింది. ఈ నెలాఖరు నాటికి 2.4 లక్షల మద్యం కేసులు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. పలుచోట్ల రూ.99 మద్యం లభించక మందుబాబులు అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంతో ఉత్పత్తిని పెంచాలని కంపెనీలను ఆదేశించింది. కాగా 4 కంపెనీలు తమ 7 రకాల బ్రాండ్లను రూ.99 %వీ౹ా%పై అమ్మేందుకు అనుమతి పొందాయి.

# బాల్య వివాహాలు గూర్చి వివరించిన మహిళా పోలీస్ కె. ఈశ్వరమ్మ



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 22. (అఖండ భూమి ):** గిరిజన ప్రాంతంలో బాల్య వివాహాలు చేయరాదని వాటి వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బ తింటుందని కించు మండ పంచాయతీ కుసుమవలస గ్రామంలో గ్రామ సచివాలయం మహిళా పోలీస్ కూడా ఈశ్వరమ్మ మంగళవారం తల్లిదండ్రులకు, విద్యార్థినిలకు చెప్పడం జరిగిందని ఆమె తెలిపారు. అదే విధంగా విద్యార్థులకు కుసుమవలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మరియు మొబైల్ చూడడం వల్ల వచ్చే నష్టాలు గురించి వివరించడం జరిగిందని ఆమె తెలిపారు.

# బ్లీచింగ్ పౌడర్ తోదోమలనివారణ



**పుల్లలచెరువు అక్టోబర్ 22 (అఖండభూమి):** పుల్లలచెరువు మండలం నాయుడుపాలెం గ్రామపంచాయతీలో ఎన్డీఏ ప్రభుత్వంలోని నాయకుల ఆధ్వర్యంలో దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది.పరిశుభ్రతకోసం ఈ కార్యక్రమంలోనాయుడుపాలెంఎంపీటీసీ యంగయ్య గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# పోలీస్ విధులు పై స్వర్ణ భారతి విద్యార్థులకు అవగాహన





**ఇచ్చాపురం, అక్టోబర్ 22 (అఖండభూమి):** పోలీస్ విధులు పై అవగాహన కల్పించే కార్యక్రమానికి పట్టణంలోని స్వర్ణ భారతీయ విద్యాసంస్థల విద్యార్థులు హాజరయ్యారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన పోలీస్ హౌస్ కార్యక్రమానికి స్వర్ణ భారతి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై ఈ శ్రీనివాసరావు పోలీసుల విధులు బాధ్యతలను విద్యార్థులకు వివరించారు. సమాజంలో శాంతి పద్ధతుల కోసం పోలీసు వ్యవస్థ ఎలా పనిచేస్తుందో అవగాహన కల్పించారు. నేరాల నియంత్రణ కోసం పోలీస్ వ్యవస్థ పనిచేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. వైర్లెస్ సెట్లు వినియోగించే తీరుపై, పోలీసులు నిర్వహించే రికార్డులపై అవగాహన కల్పించారు. సాంకేతికత పెరిగిన నేటి రోజుల్లో పోలీసు వ్యవస్థ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా వాడుకుంటుందో విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు.

# 28 వార్డులో మట్టి రోడ్డు కాలువకు కల్వర్టు నిర్మాణం ఏర్పాటు





**నర్సీపట్నం, అక్టోబర్-22( అఖండ భూమి ):** నర్సీపట్నం మున్సిపాలిటీ 28 వార్డులో అయ్యన్న కాలనీలో స్థానిక వార్డు కౌన్సిలర్ తెదేపా అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాలువకు కల్వర్టు నిర్మాణం చేయడం వంటి కార్యక్రమం జరిగింది. తుఫాను దృష్ట్యా వర్షాలు పడ్డప్పుడుఇక్కడి మట్టి రోడ్డు కారణంగా కాలువ నీరు రోడ్డుపైకి వచ్చేలా కనిపించడం ఉండేదన్నారు.ఈ కారణంగా నడిచే త్రోవగానే గాని అలాగే ఇల్లు లమధ్య నివసించే వారిగా కనిపించే వారి వలన గాని ఇబ్బందులు పడటం జరిగిందన్నారు నీరు పోయే సరైన దారి లేక నీరంతా దారి మార్గం కు అడ్డుగా రోడ్డుపైన ఉండేది అన్నారు. కావున ఇక్కడ సమస్య త్మకంగా కనిపించే ఇక్కడి కాలువకు సచివాలయం శానిటేషన్ ప్రసాదు,మున్సిపల్ సిబ్బంది సహాయ సహకారాలతో కల్వర్టు నిర్మాణాన్ని ఏర్పరచడం జరిగింది అన్నట్లుగా ఈ సందర్భంగా తెలియపరిచారు. అయితే ఇక్కడి కల్వర్టు నిర్మాణం ఏర్పడడం పట్ల స్థానిక వాసులంతా సంతోషించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ తెదేపా అధ్యక్షులు శ్రీకాంత్, సచివాలయం సానిటేషన్ ప్రసాద్,మున్సిపల్ సిబ్బంది, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

# గిరిజనులను ఇబ్బందులపెడితే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరిక...



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ అక్టోబరు 22: (అఖండ భూమి ):** జనన, మరణ ధృవీకరణ పత్రాలు జారీకి నోటరీ చేయాలని ఇబ్బందులు పెడితే రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. రెవెన్యూపరంగా జారీ చేసే ధృవపత్రాలకు అఫిడివిట్లు తో పని లేదన్నారు. అఫిడివిట్లు అడిగితే తీవ్రంగా పరిగణించిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని తాహశీల్దారులు, మండల సర్వేయర్లుతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# పోలీస్ అమరవీరుల ఋణం తీర్చుకోలేనిది

## బిజ్ఞాన భారతి సెక్రటరీ జోహార్ ఖాన్



**ఇచ్చాపురం అక్టోబర్ 22 (అఖండభూమి):** పోలీసు అమరవీరుల రుణం తీర్చుకోలేనిదని జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సెక్రెటరీ, సీఈవో జోహార్ ఖాన్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జ్ఞాన భారతి పాఠశాల ఆవరణలో జోహార్ కన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక నిమిషం మౌనం పాటించి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ.... దేశాన్ని కాపాడేందుకు సైనికులు, పోలీసులు చేసే త్యాగాలను విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను సైతం త్యాగం చేస్తుంటారని, సైనికుల, పోలీసుల రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేమని అన్నారు. 1959 అక్టోబర్ 21వ తేదీన జమ్మూ కాశ్మీర్లో లడక్ జిల్లా లేహ్ ప్రాంతంలో విధుల్లో ఉన్న 11 మంది సైనికులు,చైనా సైనికులు దాడిలో మరణించారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది అక్టోబర్ 21 ని పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. సమాజం కోసం త్యాగం చేసే సైనికులకు , పోలీసులకు విద్యార్థులు అత్యంత గౌరవ మర్యాదలు ఇవ్వాలని సూచించారు. ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా మాట్లాడుతూ.. దేశ రక్షణలో జవాన్లు, సమాజారక్షణలో పోలీసులు తమ ప్రాణాలు త్యాగం చేస్తూ ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా,మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాష్ పండా, మదీనా తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో తరగతి విద్యార్థులకు విద్యాప్రదేశ్ ఎండ్ లైన్ టెస్ట్ నిర్వహణ



**కాట్రేనికోన అక్టోబర్ 22 (అఖండ భూమి):** కాట్రేనికోన మండలం పల్లం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఒకటవ తరగతి విద్యార్థులకు విద్యా ప్రవేశ్ ఎండ్లైన్ టెస్ట్ను నిర్వహించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా మండలంలోని పల్లం, చిర్రయానం, బహ్మసమేధ్యం పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ ఏడాది జూన్లో బేస్లైన్ పరీక్షను నిర్వహించగా, 90 రోజుల కార్యక్రమం అనంతరం ఎండ్లైన్ టెస్ట్ను నిర్వహించారు. ఎండ్లైన్ టెస్ట్ నిర్వహణా తీరును డిప్యూటీ కలెక్టర్ మరియు సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మదుసూధనరావు, అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీసీ మదుసూధనరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు ఉద్దేశించిన విద్యాప్రవేశ్ 90 రోజుల కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా సాగిందన్నారు. ఒకటవ తరగతి విద్యార్థులకు రోజుకు రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులను నిర్వహించామన్నారు. విద్యా ప్రవేశ్ అమలు తీరును పరిశీలించే క్రమంలో భాగంగా జిల్లాలో కాట్రేనికోన మండలంలోని మూడు పాఠశాలలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారన్నారు. అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు మాట్లాడుతూ ఎంపిక చేసిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పి.సత్యనారాయణ, ఏడుకొండలు విద్యార్థులకు పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ%-%2020, నిపుణ్భారత్లో భాగంగా ఒకటవ తరగతి బోధన చేసే ఉపాధ్యాయులకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యుమరసీలో ఆరు రోజుల పాటు రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 1,285 మంది ఉపాధ్యాయులకు 14 బ్యాచ్ల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి బ్యాచ్ శిక్షణ ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో వారు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి%-%2 ఎం.వెంకటరమణ, జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం మీనాకుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లాడి తేజేశ్వరి, ఉపాధ్యాయులు షేక్ నూర్జహాన్, పి.భవానీశిరీష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖ




పవిత్రోత్సవ కార్యక్రమంలు..

**నర్సీపట్నం, అక్టోబర్-22( అఖండ భూమి):** నర్సీపట్నంలో తేదీ 22-మంగళవారం నుండి25-శుక్రవారం వరకు 1902 సంవత్సరంలో కీ శే తాడికొండ అప్పల నరసయ్య శ్రేష్టి గారిచే నిర్మాణం గావింపబడి ప్రతిష్టించబడిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిత్యనైమితి కాది కార్యక్రమాలలో సంభవించే లోపాలోప ప్రాయశ్చితార్థం " పవిత్రోత్సవ ' కార్యక్రమాలు నిర్వహణంగా జరుగుతున్నాయి అంటూ కమిటీ తెలియపరచడం జరిగింది. అయితే ఇందులో భాగంగా ఇక్కడ నిర్వహించు ఉత్సవ కార్యక్రమాలను నర్సీపట్నం స్థానిక తెలుగుదేశం అధ్యక్షులు చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులు (ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి స్పీకర్), ఉప కమిషనర్ ( దేవాదాయ ధర్మాదాయ శాఖ - విశాఖపట్నం),జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారి అనకాపల్లి జిల్లా కార్యక్రమ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేయుచున్నట్లు తెలియజేశారు. అయితే ఈ కార్యక్రమాల్లో భాగంగా తేదీ22 మంగళవారం నుంచి25శుక్రవారం వరకు ప్రతిరోజు పూజా కార్యక్రమాలుగా ఉదయం5:30 సుప్రభాత సేవ, నిత్యార్చన, బాల భోగ నివేదన,మంగళ శాసనం, జరుగును అన్నారు. ఈ కార్యక్రమం లు శ్రీ పాంచర త్రాగమా శాస్త్రానుసారముగా శ్రీమాన్ శ్రీ ముద్రిజేటి మంజునాథచార్యులు వారి ఆధ్వర్యంలో మరియు దేవస్థానం అర్చకులు నేతేటి శరత్ కుమార్చార్యులు వారి సంపూర్ణ పర్యవేక్షణలో జరిపించబడును అని తెలిపారు. అలాగే నిర్వహించు ప్రత్యేక ఉత్సవంలో భాగంగా తేదీ 25 శుక్రవారం రోజు భక్తులంతా ముందుగా గోత్రనామాలతో అభిషేకము చేయించుకునేవారు రూ.316/ లు ముందుగా చెల్లించి పొందవలెనని తెలిపారు. అలాగే సంతానం లేని వారు గరుడ ప్రసాదం తీసుకునిన సంతానం కలుగును అన్నట్లుగా తెలియపరచడం జరిగింది అయితే శ్రీవారి గరుడ ప్రసాదం తీసుకున్న గోరు వారు ఉదయం పాలు మాత్రమే స్వీకరించవలెనని తెలిపారు. కావున భక్తులందరూ ఈ పవిత్రోత్సవ కార్యక్రమంలో శ్రీవారిని దర్శించి భక్తులంతా తరించాలంటూ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేవాలయం దర్శన వేళలు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు, సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఉండునన్నారు. కావున భక్తులంతా, ప్రజలు, సమీప గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో విజయవంతంగా చేసేందుకు సహకరించాలని కోరుతున్నామంటూ తెలియపరిచారు.

# జొన్నాడ చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు





**ఆలమూరు అక్టోబర్ 22 (అఖండభూమి):** ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో చిటికిన సోమరాజు ఇంటిలో ఈనెల 16వ తేదీ అర్ధరాత్రి జరిగిన చోరీ కేసులో అంతర్ జిల్లాకు చెందిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం 312 గ్రాములు బంగారానికి గాను 121 గ్రాముల బంగారపు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఆలమూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ విద్యాసాగర్ స్థానిక ఎస్సై అశోక్ తో కలసి నిందితుల అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ ఆదేశాలతో, జిల్లా ఎస్పీ కృష్ణారావు పర్యవేక్షణలో కొత్తపేట ఎస్డిపిఓ గోవిందరావు ఆధ్వర్యంలో సిఐ విద్యాసాగర్ కు రాబడిన సమాచారం మేరకు జొన్నాడ గ్రామంలో చిటికెన సోమరాజు అనే వ్యక్తి తన భార్య సీతకు అనారోగ్య కారణంతో గత కొంతకాలంగా తమ ఇంటికి తాళం వేసి హైదరాబాద్ కి వెళ్లడంతో వారి ఇంట్లో ఈనెల 16వ తేదీన జరిగిన చోరీకి సంబంధించి సోమరాజు అల్లుడు జానా మారుతి శివరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. సిసి టివి పుటేజీ ఆధారంగా భీమవరం వన్ టౌన్ పరిధిలోని పందిరి వెంకటనారాయణ(32) అలాగే నెల్లూరు జిల్లాకు చెందిన షేక్ అహ్మద్ భాష (42) అనే వ్యక్తులను గుర్తించి అరెస్టు చేశామన్నారు. ఈ నిందితులపై గతంలో సుమారు 60 కేసులు పైన వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదు చేయడం జరిగిందన్నారు. జైలులో పరిచయంతో వీరిద్దరూ ఈ దొంగతనానికి ఒడికట్టారన్నారు. ఐదు రోజుల్లోనే కేసును ఛేదించి నిందితుల దగ్గర ఉన్న కొన్ని నగలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసామన్నారు. అలాగే ఆలమూరు మెజిస్ట్రేట్ వారి ఆదేశాలతో ముద్దాయిలను రిమాండ్ కు తరలించామన్నారు. మిగిలిన బంగారపు వస్తువులను నెల్లూరు జిల్లా నుండి రికవరీ చేయవలసి ఉందన్నారు. అదే విధంగా స్థానిక ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు వహిస్తూ ఎవరి ఇంటికి వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కేసును ఛేదించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన సిఐ విద్యాసాగర్ ను, స్థానిక ఎస్ఐ అశోక్ తో పాటు పోలీస్ సిబ్బందిని ఉన్నత స్థాయి అధికారులు అభినందించారని, నియోజకవర్గం వ్యాప్తంగా టీమును ఏర్పాటు చేసి దొంగతనాలపై ప్రత్యేక నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

# చెయ్యెత్తిన ఆగని బాపట్ల ఆర్టిసి బస్సు

## చెయ్యి ఎత్తండి బస్సు ఎక్కండి ఆచరణ శూన్యం

## బాపట్ల ఆర్టీసీ డిపోకు చెందిన

## బాపట్ల - రేపల్లి పల్లె వెలుగు నెంబర్ గల




**అక్టోబర్ 22 (అఖండభూమి):** AP 07Z 0076 బస్సు సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఖాజీ పాలెం ప్రధాన కోడలి రామాలయం మూలమలుపు వద్ద బస్సు ఆపి కొందరు ప్రయాణికులను ఎక్కించుకోని వస్తుండగా ఓ పాత్రికేయుడు ఎదురుగా వస్తున్న బస్సు ఆపమని చెయ్యి ఎత్తిన కనికరం లేకుండా ఆ బస్సు డ్రైవర్ మహిళ కండక్టర్ బస్సు ఆపకుండా పిట్టల వాని పాలెం వైపు కీ వెళ్ళింది

### ఆ పాత్రికేయుడు బస్సులు క్రాస్ చేసి

పిట్టల వాని పాలెం బస్టాండ్ లో ఆ బస్సును ఎక్కి మహిళా కండక్టర్ ను ప్రశ్నించగా బస్సు ఎక్కడపడితే అక్కడ మీ ఇష్టం వచ్చినట్లు ఆగదంటూ బస్సు ఆగినప్పుడే బస్సు ఎక్కడ ఆగితే అక్కడికి వచ్చి ఎక్కాలి చేయూతని కాడ బస్సు ఆగదు అంటూ దురుసుగా సమాధానం బదులిచ్చారు

ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ అధికారులు ఒక దంపుడు ఉపన్యాసాలు ఇవ్వటమే తప్ప ఆచరణలో పెట్టటం శూన్యంగా మారింది

### చెయ్యి ఎత్తిన చోట బస్సు ఆగుతుంది

ప్రయాణికులు ఎక్కడ దిగాలనుకుంటే అక్కడ దిగవచ్చని చెప్తారు కానీ బాపట్ల ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్లు కొందరుకు ఇవేమీ పట్టవు అంటే నమ్మశక్యంగా ఉండదు కానీ నిజమండి బాబు. పాత్రికేయుల పరిస్థితి ఇలా ఉంటే సామాన్యుల ప్రజలు ప్రయాణికులు పరిస్థితి మరి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు ఈ విషయంపై బాపట్ల డిపో మేనేజర్ బి. శ్రీమన్నారాయణ ను వివరణ కోరగా వారితో నేను మాట్లాడతానని బదిలీ చేరే తప్ప విచారించి వారిపై చర్యలు తీసుకుంటాను అని చెప్పకపోవడం శోచనీయం

# రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## మంప ఎస్సై శంకర్రావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 22:** రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంప ఎస్సై శంకరరావు సూచించారు. మండలంలోని మంప గ్రామాన్ని మంగళవారం సాయంత్రం సందర్శించిన ఎస్సై శంకరరావు గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు గంజాయి, మాదకద్రవ్యాల అనర్థాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనదారులంతా విధిగా లైసెన్స్ తోపాటు రికార్డులను కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే గంజాయి సాగు రవాణా చట్ట వ్యతిరేకమని అటువంటి వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అక్రమ విద్యుత్ వైర్ల ఏర్పాటుతో వన్యప్రాణులను హతమార్చే ప్రయత్నం చేయడం చట్టరీత్యా నేరమని అటువంటి వారికి చర్యలు తప్పవని హెచ్చరించారు. అడవి జంతువులు వన్య ప్రాణులు వేటకు వినియోగించే విద్యుత్ షాక్ వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అటువంటి చర్యలకు ఎవరు పాల్పడిన ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల పట్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ప్రచురించిన సంకల్పం వాల్ పోస్టర్లు కరపత్రాలను గ్రామస్తులకు యువత కు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు.

# ఏఎస్ మూర్తి ని ఘనంగా సన్మానించిన సీఐ ప్రభాకర్ , ఎస్సై చౌడయ్య



**ఎర్రగొండపాలెం అక్టోబర్ 22 (అఖండభూమి):** యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై ఏఎస్ మూర్తి ని సాధారణ బదిలీలో భాగంగా ఒంగోలు డిటిసి వెళ్తున్న సందర్భంగా ఘనంగా సన్మానించిన సీఐ ప్రభాకర్ , ఎస్సై చౌడయ్య మరియు పోలీసు సిబ్బంది.

అఖండ భూమి
బుధవారం 23-10-2024

# ఎమ్మెల్యే సత్యప్రభరాజా ను కలిసిన శంఖవరం పాత్రికేయులు





**శంఖవరం, అక్టోబరు 22:(అఖండభూమి):** అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ది శంఖవరం ప్రెస్‌క్లబ్‌కు నూతనంగా ఎంపికైన కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు గౌరవ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభగారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇళ్ళ స్థలాల సమస్యలతో పాటూ పలు సమస్యలపై ఆమెకు వివరించడం జరిగింది. వాటిపై ఆమె సానుకూలంగా స్పందించారు. అనంతరం టిడిపి మండల నాయుకులు పర్వత సురేష్, బద్ది రామారావు, వెన్నా శివ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ తదితరులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు కేళంగి హరినాథ్, గౌరవ అధ్యక్షుడు జక్కల నాగసత్యనారాయణ, ఉపాధ్యక్షులు యండమూరి వెంకట్రావు, బత్తిన తాతాజీ, జాయింట్ సెక్రటరి రేలంగి దొరబాబు, ట్రజరర్ గొర్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## లంగుపర్తి పంచాయతీ లో సి. పి. ఏం. పార్టీ మహాసభ నిర్వహణ ముఖ్య అతిథిగా సి. పి ఏం. పార్టీ జడ్పీటీసీ దిసారి. గంగరాజు,




**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 22( అఖండ భూమి ):** అనంతగిరి మండలంలో మంగళవారం నాడు లంగుపర్తి పంచాయతీ కుంబర్తి గ్రామంలో సీపీఎం పార్టీ శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అనంతగిరి జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటినా ఇప్పటికీ సూపర్ సిక్స్ అమలు చెయలేదని విమర్శించారు. గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించలేని కూటమి ప్రభుత్వం మద్యం మాత్రం ఏరులై పారుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే జాల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటి అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం కుంబర్తి సీపీఎం పార్టీ శాఖ కార్యదర్శిగా బాడ్నయిన దేముడు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇది ఎలా ఉండగా లంగుపర్తి పంచాయతీ కేంద్రం నుంచి ఎగుపడు, ఎగువ పట్టే, దిగువ పట్టే, ఐదు గ్రామాలకు వెళ్లే రోడ్డును దూరు. దేముడు, సిరిగం. శివ, అనే వ్యక్తి లు ఇద్దరు కలిసి మా భూమిలలో వైపు నుండి రోడ్డు నిర్మించడం వీళ్లేదని జెసిబితో తవ్వి రోడ్లపై పెద్ద బండ రాళ్లు పెట్టి అడ్డంగించి వాహనాలు వెళ్లకుండా దౌర్జన్యంగా నిలిపివేస్తున్నారని ఆయా గ్రామస్తులు జడ్పిటిసి గారికి తెలియపరచడం జరిగింది. జెడ్పిటిసి స్పందిస్తూ అంతరాయం కలిగిస్తున్న వ్యక్తిలపై శాఖ పరమైన చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాన్ని సన్యాసి రావు, టోకూరు సర్పంచ్ కిల్లో. మోస్య, సీవేరి. సన్యాసిరావు, జై భారత్ పార్టీ నాయకుడు పట్నాయని చంటిబాబు, మద్దు, సింహాద్రి, రామన్న, చిన్నయ్య, లచ్చన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి ఆవరణలో అక్రమ ఇసుక తవ్వకాలు సహించేది లేదు




**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 22 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం లింగంపేట వాటర్ ట్యాంక్, సోద్యం వంతెన దగ్గర, అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుకుండా గొలుగొండ తాసిల్దార్ పి. శ్రీనివాసరావు అక్రమ ఇసుక అడ్డుకట్ట వేయడం జరిగింది మంగళవారం తన సిబ్బందితో కలిసి జెసిబి ని తీసుకొచ్చి వంతెనకు 120 మీటర్లు దూరం వరకు బళ్ళు రాకపోకలు జరగకుండా కాలువ తీయించారు ఇసుక అక్రమ తవ్వకాలు తవ్వడానికి వీలులేదని బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని వంతెన దగ్గర గుర్తించి వంతెనకు సుమారుగా 120 మీటర్లు దూరం వరకు ఇసుక అక్రమ తవ్వకాలు తవ్వడానికి వీలు లేకుండా చేయడం జరిగిందన్నారు. అలాగే స్థానిక విఆర్ఓ ,వీఆర్ఏ, కార్యదర్శులకు ,ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉచిత ఇసుక పాలసీ పత్రికల్లో, మీడియాలో రావడంతో ట్రాక్టర్లు బొడ్డేరు దగ్గర క్యూ కట్టి వంతెనకు నష్టం కలిగేలా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని తెలిసి. తాసిల్దార్ శ్రీనివాసరావు హుటా హుటీనా సంఘటన స్థలానికి చేరుకొని వంతెనకు ,నీల ట్యాంకు. కు.ఏ విధమైన నష్టం జరగకుండా చూడడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాగరాజు, కార్యదర్శి, విఆర్ఓ పాల్గొనడం జరిగింది.

## చోద్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు




**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 22 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం చోద్యం హైస్కూల్లో. దేశం కోసం విదేశీ ముష్కరులతో పోరాడి అసువులు బాసిన.అలాగే విజయం సాధించిన సైనికులను స్మరించుకోవడం. వీర గాధ 4.0 ప్రారంభించి నాలుగు సంవత్సరాలు కాలం అయినందున.వారి త్యాగాలను స్మరించుకుంటూ. పిల్లలలో మెదడు పురోగతి చెందాలని. ఎస్సై రైటింగ్. డ్రాయింగ్. పేరాగ్రాఫ్. పెయింటింగు. పద్యాలు. వంటి పోటీలు నిర్వహించి. విజేతలకు హెచ్ఎం పి శ్రీనివాసరావు. చేతుల మీదుగా మెడల్స్ అందజేశారు. చిన్నతనం నుండి దేశం పట్ల ప్రేమ అంకితభావం దేశభక్తి కలిగి ఉండాలని యువత. దేశ రక్షణ కొరకుముందుకు రావాలని కోరారుఈ కార్యక్రమంలో. పి ఈ టి కుందురు నూకరాజు. సిహెచ్ వి రమణ. వరప్రసాద్. వాసు. నాగరాజు. బోధ నేతర సిబ్బంది. పిల్లలు పాల్గొన్నారు

## నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి




**సూర్యాపేట, అక్టోబర్ 22(అఖండ బూమి):** నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి రైతులు మద్దతు ధరను పొందాలని టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఇ శ్వేత అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం 10వ వార్డ్ కుప్పిరెడ్డిగూడెం లో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు తేమ ఉన్న ధాన్యాన్ని తీసుకురాకుండా వాటిని పొలాల వద్దనే ఎండ పెట్టుకొని తీసుకొని రావాలని అన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు పొందాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్ ను రైతులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఓ సువర్ణ, అధ్యక్షులు చెరుకుపల్లి ఉప్పమ్మ, ఆర్ పి రాణి, వార్డు ఇన్చార్జ్ చింత వెంకన్న, ఐకెపి కమిటీ సభ్యులు ఎల్లమ్మ, నరసమ్మ, నీలమ్మ, తిరుపమ్మ, మన్సూర, రైతులు కనుకు వెంకన్న, వెంకట్ రెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, యాదగిరి, సురేందర్ రెడ్డి, నాగరాజు, గోపి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం మాయరోగమో?!



వదలని జలుబు.. ఆగని దగ్గు.. తగ్గని నొప్పులు



జలుబు, దగ్గు, ఒంటి నొప్పులుప్రస్తుతం ఎవరిని పలకరించినా ఇదే చెబుతున్నారు. మొన్నటి వరకు అంటే వానలు కురవడం, వాతావరణ మార్పుల వల్ల జలుబు, దగ్గు, జ్వరం వచ్చాయనుకున్నారు. వానలు తగ్గినా, మందులు వాడినా పట్టిన జలుబు వదలడం లేదు. వచ్చిన దగ్గు పోవడం లేదు. చాలామంది ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులతో సతమత మవుతున్నారు. 'ఇదేం మాయ రోగమో' అని ఉసూరుమంటున్నారు. ఏమైందో అర్థం కాక జనాలు దవాఖానలకు క్యూ కడుతున్నారు.అయితే ప్రస్తుతం వైరల్ ఫీవర్లు వస్తున్నప్పటికీ అవి ఏ రకమైన వైరస్‌లు? ఎందుకు దీర్ఘకాలంగా పట్టి పీడిస్తున్నాయి? వీటికి ఎలాంటి చికిత్స అవసరం? తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. ఇటీవల ఏ నలుగురిని పలకరించినా ఒకరో ఇద్దరో జ్వర బాధితులమని చెబుతున్నారు. జ్వరం తగ్గినా కీళ్ల నొప్పులతో సతమతమవుతూనే ఉన్నారు. ఎన్ని మందులు వాడినా ఆ పూట కొంత ఉపశమనం కలుగుతోంది. ఆ తర్వాతి రోజు పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందని వాపోతున్నారు. వర్షకాలంలో ఇలా సీజనల్ వ్యాధులు రావడం సాధారణమే. అందులో ముఖ్యంగా ఇన్‌ఫ్లుయెంజా (జలుబు, దగ్గు, జ్వరం) దోమల కారణంగా డెంగి, చికున్ గున్యా, మలేరియా వంటి విషజ్వరాలు రావడం కూడా సర్వసాధారణమే. కానీ, ఈ సీజన్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా జ్వరాలు వారాల తరబడి బాధపెడుతున్నాయి. కొందరు జ్వరంతో ఇబ్బందిపడుతుంటే మరికొందరు నెలల పాటు జలుబు, దగ్గు, కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులతో సతమతమవుతున్నారు. వర్షకాలం, చలికాలంలో సీజనల్ వ్యాధులు రావడం సహజం. అయితే సీజన్‌లో ఎక్కువగా ఇన్‌ఫ్లుయెంజా వైరస్ ప్రభావం చూపుతుంది. ఇందులో చాలారకాల వైరస్‌లు ఉంటాయి. ప్రస్తుతం ఇన్‌ఫ్లుయెంజా-ఎ, రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్‌లు విజృంభిస్తున్నాయి. అత్యధిక మంది రోగులు ఈ వైరస్‌ల బారిన పడుతున్నారు. ముఖ్యంగా రెస్పిరేటరి సిన్సిషియల్ వైరస్ వల్ల రెండు మూడు వారాల పాటు జలుబు, దగ్గు, జ్వరం లాంటి లక్షణాలతో బాధపడుతుంటారు. ఇవి తీవ్రమై ఎక్కువ రోజులు పీడించినట్లయితే.. డెంగీ వంటి విషజ్వరాలు సోకాయని రోగులు భయపడుతున్నారు. ఈ లక్షణాలు ఉన్నప్పుడు సొంత వైద్యం తీసుకోకుండా వైద్యులను సంప్రదించడం మంచిది. వైద్యుల సూచన మేరకే మందులు వాడాలి.

### మ్యుటేషన్‌ల వల్లే ఎక్కువ రోజులు..

వైరస్‌లు రూపాంతరం చెంది, కొత్త మ్యుటేషన్‌లు ఏర్పడటం వల్ల వ్యాధి లక్షణాలు ఎక్కువ కాలం రోగులను పీడిస్తున్నాయి. వైరస్‌లలోని జన్యువులలో మ్యుటేషన్లు జరగడం వల్ల వైరస్‌లు రూపాంతరం చెందుతాయి. కొన్ని మ్యుటేషన్ల వల్ల ఆ వైరస్‌లు బలహీన పడతాయి. వీటి వ్యాప్తి అధికంగా ఉన్నా.. రోగులపై ఎక్కువగా ప్రభావం చూపదు. కొన్ని మ్యుటేషన్‌ల వల్ల వైరస్‌లు బలపడతాయి. వీటి వ్యాప్తి తక్కువగా ఉన్నా రోగ తీవ్రత మాత్రం అధికంగా ఉంటుంది. కోవిడ్ 19 నాటి పరిస్థితులను పరిశీలిస్తే ఇది అర్థమవుతుంది. కరోనా ఫస్ట్‌వేవ్ కంటే సెంకడ్ వేవ్‌లో వచ్చిన మ్యుటేషన్స్ వల్ల వైరస్ బలపడింది. ఫలితంగా వైరస్ వ్యాప్తి తక్కువగా ఉన్నప్పటికీ ఎక్కువ మంది దాని బారినపడ్డారు. అదే థర్డ్‌వేవ్‌లో ఒమిక్రాన్ వేరియంట్‌లో కోవిడ్ మెదటి, రెండో వేవ్ కన్నా వైరస్ వ్యాప్తి అధికంగా ఉంది. కానీ, ప్రభావ తీవ్రత తక్కువగా కనిపించింది. దానివల్ల రోగులు దవాఖానలో చేరాల్సిన అవసరం లేకుండానే కోలుకున్నారు. చాలామందికి వైరస్ సోకినట్లు కూడా తెలియదు. వాళ్లలో ఆ వైరస్ అసింప్టమ్యాటిక్‌గా (లక్షణాలు బయటపడకుండా) వచ్చిపోయింది. ఇలాంటి మ్యుటేషన్స్ వల్ల ఏర్పడిన ఇన్‌ఫ్లుయెంజా-ఎ, రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్‌లు కొంత బలపడతాయి కూడా. ఇలాంటి మ్యుటేషన్ల వల్ల ఏర్పడ్డ వైరస్‌లు తీవ్రమైన ప్రభావాన్ని కలిగి ఉంటాయి. ఇవి సోకితే జలుబు, దగ్గు, జ్వరం, ఒంటి నొప్పులు తీవ్రంగా ఉంటాయి. అంతే కాకుండా ఎక్కువ రోజులు పీడిస్తాయి.

### స్వైన్‌ఫ్లూతో సమానం

ఇన్‌ఫ్లుయెంజా-ఎ అనేది ఒక రకంగా చెప్పాలంటే స్వైన్‌ఫ్లూ వైరస్. దీని వ్యాప్తి రేటు అధికంగా ఉంటుంది. ఇది ఒకరి నుంచి మరొక్కరికి చాలా వేగంగా విస్తరిస్తుంది. ఇన్‌ఫెక్టెడ్ రోగి తుమ్మినప్పుడు గానీ, దగ్గినప్పుడు గానీ ఆ వ్యక్తి నోటి తుంపర్ల నుంచి వచ్చే వైరస్ ఎక్కువ దూరం వ్యాప్తి చెందుతుంది. దీంతో ఒకరి నుంచి మరొకరికి సులభంగా వైరస్ వ్యాప్తి చెందుతుంది. వర్షకాలంలో వాతావరణం తేమగా ఉండటం వల్ల ఈ వైరల్ ఇన్‌ఫెక్షన్లు గాలి ద్వారా ఎక్కువ దూరం వ్యాప్తి చెందే అవకాశం ఉంది. దీంతో ఒక ఇంట్లో వైరల్ జ్వరాలు వచ్చాయంటే వెంట వెంటనే పొరుగిళ్లలోని వారికి కూడా సోకుతాయి. ఇన్‌ఫ్లుయెంజా ప్రభావం వానాకాలంలో అధికంగా ఉంటుంది. ఈ వైరస్ సోకితే గతంలో మందులు వాడితే రెండు మూడు రోజుల్లోనే ఉపశమనం కలిగేది. కానీ, ఈ వైరస్‌లో వచ్చిన మ్యుటేషన్‌ల కారణంగా మందులు వాడినా మూడు నాలుగు వారాలపాటు లక్షణాలు తగ్గడం లేదు.

### రెండోసారి దాడి..

వైరస్ ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు రోగిలో ఉన్న ఇమ్యూనిటీ తగ్గిపోయి బ్యాక్టీరియా బారిన పడుతున్నారు. ఈ విధంగా వైరల్ ఇన్‌ఫెక్షన్ల వల్ల రోగనిరోధక శక్తి తగ్గి, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్స్‌కు గురికావడాన్ని సెకండరీ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్స్ అంటారు. దీనివల్ల రోగి ఎక్కువ రోజుల పాటు జలుబు, దగ్గు, నీరసం తదితర సమస్యలకు గురవుతాడు. షుగర్, బీపీ, ఆస్తమా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులపై ఈ వైరస్‌లు, సెకండరీ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు తీవ్రంగా ప్రభావం చూపుతాయి. సాధారణ రోగుల కంటే వీరు కొంత ఎక్కువ కాలం వ్యాధికి గురయ్యే అవకాశాలుంటాయి.


### నిర్ధారణ పద్ధతులు

సాధ్యమైనంత వరకు అనుభవజ్ఞులైన వైద్యులు రోగిలో ఉన్న లక్షణాల ఆధారంగా వ్యాధి లేదా వైరస్‌ను అంచనా వేస్తారు. కచ్చితంగా తెలుసుకోవాలంటే బ్లడ్ కల్చర్ టెస్ట్, యూరిన్ కల్చర్ పరీక్షలు జరిపి వచ్చిన వైరస్‌తో పాటు బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లను కూడా నిర్ధారించవచ్చు.

### అందుబాటులో ఉన్న చికిత్స


సాధారణంగా వైరల్ ఇన్‌ఫెక్షన్లకు యాంటి బయాటిక్ మందులు వాడనవసరం లేదు. కొన్ని సందర్భాలలో మాత్రమే వీటిని వాడాలి. వైరల్ ఫీవర్ వచ్చిన తర్వాత సెంకడరీ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ బారిన పడే ప్రమాం ఉంది. దీని బారినపడితే వైద్యుల సూచనలతో యాంటి బయాటిక్ మందులను నిర్ణీత మోతాదులో, నిర్దేశిత కాలం వాడాలి. ఎలా పడితే అలా, ఏవి పడితే అవి వాడితే ఆరోగ్యానికి హానికరం. కొన్ని సందర్భాలలో తీవ్రమైన దగ్గు, ఊపిరితిత్తుల్లో గాలి మార్గాలు మూసుకుపోయినప్పుడు తేలికపాటి స్టిరాయిడ్స్ వాడాల్సి వస్తుంది. అంతేకాకుండా దీర్ఘకాలం పాటు తీవ్రమైన ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులతో బాధపడితే పెయిన్ కిల్లర్స్ సైతం తీసుకోవాల్సి వస్తుంది. అయితే ఈ మందులన్నీ అనుభవజ్ఞులైన వైద్యుల సూచన మేరకే వాడాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ సొంతంగా యాంటి బయోటిక్ మందులు వాడకూడదు.

# దత్తుడిమాటే.. మాబాట..



సనాతన ఆధ్యాత్మిక ప్రవాహంలో అవధూత సంప్రదాయం నిరంతర స్రవంతి. ఆ సజీవ జలధారకు పరమశివుడు జన్మస్థలమైతే.. త్రిమూర్తి అంశతో జన్మించిన దత్తాత్రేయుడు సంగమ క్షేత్రం. దత్త సంప్రదాయాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్న సిద్ధ పురుషులు అవధూత దత్తపీఠం వ్యవస్థాపకులు గణపతి సచ్చిదానంద స్వామివారు. సమాజం మారాలి. తన ఇల్లూ, ఒళ్లూ దగ్గరికి వచ్చేసరికి అందరూ అప్రమత్తతగా ఉంటారు. జాగ్రత్తగా చూసుకొంటూ ఉంటున్నారు కదా! అలాగే సంఘమనే ఇల్లు మనది అని ప్రతిఒక్కరూ అనుకోవాలి. అప్పుడే రోగాలు రావు. సమస్యలు రావు. దుర్మార్గులు దాడి చెయ్యటానికి అవకాశం ఉండదు. క్రమక్రమంగా 'నాది' అనేది విడిచి 'మనది' అనేది పెంచుకోవాలి. ఆయన పలుకు మధురం. ఆయన గానం అమృతం. కఠోపనిషత్తును కూడా సులభంగా అర్థమయ్యేలా అనుగ్రహిస్తారు. కఠిన పరిస్థితుల్లో ఉన్న భక్తులకు ఔదుంబర వృక్షమై నీడనిస్తారు. అవధూత సంప్రదాయానికి ఆలవాలం స్వామి హృదయం. అంతుబట్టని దత్త తత్త్వానికి భాష్యం వారి వదనం. దత్త మార్గాన్ని ఉపదేశిస్తూ%ఔ% సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ.. ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తూ.. స్వామి సేవతోపాటు సమాజ అభ్యున్నతికీ దశాబ్దాలుగా తన తపస్సును ధారపోస్తున్నారు. అవధూత దత్తపీఠం ద్వారా భారతావనిలో మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా దేశదేశాల్లో భారతీయ ఆధ్యాత్మిక గరిమను చాటిచెబుతున్న మహనీయులు స్వామివారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌కు విచ్చేసిన గణపతి సచ్చిదానంద స్వామితో 'చింతన' ప్రత్యేక సంభాషణ నమస్కారం స్వామీజీ! సనాతన ధర్మం పరిరక్షణకు అవధూత దత్తపీఠం దశాబ్దాలుగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నది! ప్రస్తుతం పీఠం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న ధార్మిక ప్రచార విశేషాలను మాతో పంచుకోగలరు! సనాతన ధర్మం పరిరక్షణకు అవధూత దత్తపీఠం అహరహం కృషి చేస్తూ వస్తున్నది. ఆ సమయానికి, ఆ సందర్భానికి తగినట్లుగా, దత్తుడు నడిపించినట్లుగా మేము నడుస్తూ ఉంటాం. పీఠంలోనూ, మా పీఠశాఖలలోనూ శాస్త్ర ప్రకారంగా నిరంతరం క్రతువులు జరుగుతూ ఉంటాయి. లోక కల్యాణార్థమై ఆయా కాలాలలో చేయవలసిన పూజలు, హోమాలు, వ్రతాలు విధిగా జరుగుతూ ఉంటాయి. విదేశాల్లోనూ దత్తపీఠం ఎన్నో ఆలయాలను నిర్మించింది! ధార్మిక ప్రచారం నిర్వహిస్తున్నది! గతంతో పోలిస్తే ఇప్పుడు విదేశాల్లో మన ధర్మం పట్ల ఎలాంటి వైఖరి ఉందని గమనించారు? మన హిందూ సంప్రదాయం పట్ల శ్రద్ధ పెరిగింది. మన ధర్మం పట్ల భయం, భక్తి పెరిగాయి. పైకి పాశ్చాత్యపు పోకడలు ప్రదర్శిస్తూ ఉన్నా ఇంటా, బయటా కూడా దేవుడికి దండం పెడుతూనే ఉన్నారు. అందుకే అక్కడ ఉన్న అన్ని ధార్మిక సంస్థలలోని భక్తులు ఆధ్యాత్మికరంగంలో అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. ఎవరూ సాధించలేని రికార్డులు నెలకొల్పుతున్నారు. ఆధ్యాత్మిక పురోగతి కనిపిస్తున్నందుకు చాలా సంతోషం. ఆధ్యాత్మిక సేవతోపాటు సామాజిక సేవలకూ దత్తపీఠం కృషి చేస్తున్నది. సేవాపథంలో మీరు అమలు చేస్తున్న ప్రణాళికల వివరాలు.. మాది దత్త సంప్రదాయం. దత్తుడు చెప్పినట్టుగా మేము నడుస్తూ ఉంటాం. దత్తుడు 'ఈ సత్కార్యాన్ని ఇప్పుడు చెయ్యి' అని ఆజ్ఞాపిస్తాడు. వెంటనే దానిని మేము ఆచరిస్తాం. అంతేకానీ ముందుగా నిర్ణయించి పెట్టుకొని అమలు చేయడం, అనుకూలంగా లేకపోవటంతో అమలు చేయకపోడం అనేవి ఉండవు. పీఠ పర్యవేక్షణలో అన్నదానం, విద్యాదానం, వృద్ధుల కోసం 'అమ్మ ఒడి', 'వాగ్దేవి' పేరుతో మూగ, చెవుడు సమస్యలు ఉన్న పిల్లలకు తగిన పాఠశాల, ఇంకా వృద్ధాశ్రమాలు, గోసేవ వంటి సేవలు కొనసాగుతున్నాయి. ఆధ్యాత్మికతను, అధునాతన విజ్ఞానాన్ని ఎలా సమన్వయం చేసి చూడాలి? అసలు ఈ సమన్వయం అనేది సమంజసమైనదేనా? సమంజసమైనదే! ఈనాటి భౌతికశాస్త్రం అణుఖండాల చలనాన్ని గురించి పరిశీలించి, పరిశోధించి నోబెల్ బహుమతులు సాధించి.. చివరికి మన సిద్ధాంతంలోకే చేరుతున్నది. ఇది మన కంటికి కనిపిస్తూనే ఉంది. సంతోషం. నిన్నటి దాకా జడమనుకొన్నది ఇవాళ విజ్ఞానశాస్త్రం ప్రకారంగా కూడా చేతనమే అవుతున్నది. ఉపనిషత్తులలో 'సర్వం ఖల్విదం బ్రహ్మ' ఈ ప్రపంచమంతా బ్రహ్మపదార్థమే అని పేర్కొని ఉంది. అంటే చైతన్యమే అని నిశ్చయంగా ఘోషించింది. పూర్వం కార్తవీర్యుడు ద్వైతంలో కొట్టుమిట్టాడుతూ ఉండేవాడు. సందేహాలతో సతమతమవుతూ ఉండేవాడు. ఒకనాడు అతను దత్తస్వామిని ఆశ్రయిస్తే ఆయన యోగోపదేశం చేసి శక్తి పాతం చేశాడు. అప్పుడు అతను ఈ శాస్త్రవేత్తల లాగా సాధన చేసి, సత్యాన్ని తెలుసుకొన్నాడు. ఆ సందర్భంలో 'దేశే కాలే పదార్థే వా చిదాత్మేకో విభాతి మే చిదానందో మహాత్మేశ పదార్థాలన్యోన విద్యతే?' అని కార్తవీర్యుడు పేర్కొన్నాడు. అంటే, 'నాకంతా చిదానందమే కనిపిస్తున్నది. ప్రతివస్తువులోనూ చిదానందమే గోచరమవుతున్నది. చైతన్యం కంటే వేరే వస్తువు లేనే లేదు' అని చెప్పాడు. ఇలా అధ్యాత్మికతతో విజ్ఞానాన్ని సమన్వయం చేసుకొని చూస్తే సత్ఫలాలు దక్కి లోకానికి మేలు కలు గుతుంది. సమన్వయం లేకుండా సాధన చేస్తే దుష్ఫలాలు సంభవించి కీడు జరుగుతుంది. ఇటీవల కొన్ని పుణ్యక్షేత్రాలలో జరిగిన సంఘటనలను ఉదహరిస్తూ, ఇలా జరుగుతుంటే మీ దేవుడు ఏం చేస్తున్నాడంటూ కొంతమంది విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ అంశాన్ని ఎలా చూడాలి? ఇటువంటి సందర్భాల్లో భగవంతుడు ఎందుకు నిదర్శనాలు చూపడం లేదు? దేవుడు ఎంతో దయగలవాడు. భూమాత లాగా ఎంత క్షమిస్తాడో ప్రళయం వచ్చినప్పుడు అంతగా కంపించి కోపిస్తాడు. మేడ కట్టటానికి (మంచికి) చాలా కష్టపడాలి కానీ, కూల్చటానికి (కీడుకు) ఎంత సేపు? తప్పు చేయగానే వెంటనే శిక్ష పడిపోవాలి అనేది మన సిద్ధాంతం కాదు. మన ధర్మం అసలే కాదు. పగవాడికి కూడా అన్నం పెట్టి పంపిస్తుంది మన ధర్మం. వాడు మంచి వాడిగా మారటానికి చాలా అవకాశాలు ఇస్తుంది. ఇక పాపం పండినప్పుడు, ఒక్కసారిగా ఉప్పెన వచ్చి పూర్తిగా తుడిచిపెట్టినట్లుగా, దేవుడు కలియుగంలోని దుష్టుల అంతు చూస్తాడు. అయితే దుష్టులు అవహేళన చేస్తున్నారని సత్కార్యాలు ఆపకూడదు. చీమలు కలిసి ఉంటే ఏనుగును బంధించేస్తాయి. అలాగే కలిసికట్టుగా ఉంటే దుష్టులేమీ చెయ్యలేరు. విడిగా ఉంటేనే వారికి అవకాశం దొరుకుతుంది. ఎప్పటికప్పుడు ఇలాంటి ప్రశ్నలే తలెత్తుతూ ఉంటాయి. ప్రయత్నం చేయకుండా, దేవుడేమీ చేయడం లేదు, నిదర్శనాలు చూపటం లేదనడం ఎంతవరకు సబబు? సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు%ఔ% ఇవన్నీ ఇప్పటి తరం నుంచి దాదాపుగా దూరమైంది. ఇలాగైతే, కొంతకాలానికి మన సంస్కృతి పూర్తిగా మారిపోయే ప్రమాదం ఉంది కదా! ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుటుంబం ఎలాంటి ఆధ్యాత్మిక విధానాన్ని అనుసరించాలి? మన గీతను మార్చే గీతాచార్యుడు చెప్పిన గీతలోని మాటే అందరికీ శిరోధార్యం. 'తస్మాచ్ఛాస్త్రం ప్రమాణంతే' అంటే శాస్త్రమే మనకు ప్రమాణం. శాస్త్రం చెప్పినట్లుగా ఆచరిస్తే మన ఆధ్యాత్మికతకు ఎలాంటి లోటు రాదు. మన జీవనశైలి అస్తవ్యస్తం కాదు. 'చక్కగా చేతులు కాళ్లు, కడుక్కోవాలి' అని మన శాస్త్రం ఆనాడే చెప్పింది. కానీ మనం 'ఆఁ పాటించకపోతే ఏమౌతుంది లే' అని మరిచిపోతే కరోనా వచ్చి గుర్తు చేసి, లోకానికే శుచి, శుభ్రత నేర్పింది. ఇంకా ఎన్నో పాఠాలు నేర్పింది.

# దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే గడ్డం వినోద్




**బెల్లంపల్లి అక్టోబర్ 22 అఖండ భూమి:** బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి రైల్వే సమస్యల పరిష్కారం కోసం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సికింద్రాబాద్ అరుణ్ కుమార్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి,రేచిని రోడ్ రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పొడిగింపు అలాగే సింగరేణి, రామగిరి పసింజర్,హాల్టింగ్ సౌకర్యం మౌలిక సదుపాయాల గురించి మాట్లాడారు. దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ స్థానుకూలంగా స్పందించి అధికారులతో డిఈ వామన్ మూర్తి,విశాల్ డీజీఎం తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు తాండూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం రవీందర్ రెడ్డి,గట్టు మురళీధర్, సాలిగామా బాన్నయ్య, తదితరులు పాల్గొన్నారు...

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559